స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 307 • హైదరాబాద్ 29-11-62 గురువారం • 4 పేజీలు 7 నయాపైసలు

సరకులవిధి కింద రూ. 8న్నరకోట్లు పైగా జమ

న్యూఢిల్లీ, నవం 29: నవంబర్ 28వ తేదీన లెక్కలుముగిసే నాటికి న్యూఢిల్లీలో జాతీయ రక్షణ నిధి కింద రక్షణ శాఖలో మొత్తము రూ. 8.68 కోట్లు జమపడింది. ఇందులోతోడు మనూరు 12మంది లేదా 2,02,000 రూపాయలు విలువగల బంగారం లేదా బంగారపు ఆభరణాలు కూడా ఇంతవరకు విరాళంగా అందినట్లు తెలిసింది. గురువారం అభ్యుదయోత్సవము సందర్భముగా మనిలాలో పన్నాపైన ఒక బహిరంగ సభలో రూ.80,000 మొత్తం కొన్నిబంగారపు వగలూ జాతీయ రక్షణ నిధికి విరాళం సమర్పించడం జరిగింది.

తుది వేలం అమ్మకం

హైదరాబాద్, ఎం. ఎల్. ఎ. క్వార్టర్స్ రోడ్డులో ప్రతిపాపు ఎదుట 588 చ. గం. విస్తీర్ణములోని పెద్ద ఇల్లు నెం. 8-6-537, వల్లా, లైటు, టైల్సేటి ముప్పుగు అదనపాత సౌకర్యములుగల దానిని 8-12-1962 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం చేయబడును.

ఆర్. ఆర్. ఆక్షనీర్స్ (రిజిస్టర్డ్)
ఉస్మానియా గంజ్ ఎదుట
పాత పోస్టాఫీసు రోడ్, హైదరాబాద్

(B-A P.)

ఇండియాను "ఏకాకిగా" చేయ చైనా ప్రచారపు ఎత్తుగడలు

కెనడా నుండికూడా అరువుపద్ధతిపై ఆయుధాలు

ఇండియాకు సహాయినిగూర్చి పరిశీలిస్తున్నామని ప్రధాని డిఫెన్‌బేకర్ ప్రకటన

టొరంటో, నవం 28

భారతదేశానికి అరువుపద్ధతిమీదనే ఆయుధాలు సహాయినిచేసే ఏర్పాట్లను గురించి కెనడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కెనడా ప్రధాని డిఫెన్‌బేకర్ నిన్న కాముస్సు సభలో ప్రకటించారు.

పార్లమెంటుకు విచ్చేసిన కొందరు విలేకరులతో రక్షణ విషయాలు సంబంధించి ఇండియానుండి అభ్యర్థన వేరివట్లాడతన్నారు. ఈ విషయాన్ను కెనడా పరిశీలిస్తున్నదట.

ఇండియాకు సైనికపరముగా ఆయుధాల సహాయానికి బ్రిటన్ అనుసరించిన అరువుపద్ధతినే కెనడా కూడా అనుసరిస్తుందా అన్న ప్రశ్నకు డిఫెన్‌బేకర్ జవాబిస్తూ పరిశీలించ బడుతున్న అంశాలలో అదికూడా ఒకటి అన్నాడు.

రక్షణనిధికి 1.25 లక్షలు

కొత్తగూడెంలో గవర్నర్‌కు అందజేయబడ్డవైనం

కొత్తగూడెం, నవం 28

ఖమ్మం జిల్లాను పర్యటిస్తున్న గవర్నర్ శ్రీ ఎం. ఎస్. కోశికి నిన్న ఇంతటి రక్షణనిధికై రు. 1.25 లక్షల విలువగల చెక్కులు అందజేయబడ్డాయి. శ్రీ కోశికి కలెక్టర్ లోబాడి నిన్న ఖమ్మంనుండి సాయంత్రం కారులో కొత్తగూడెం అతిథి గృహానికి వచ్చారు. కారులో పాల్గొన్న కలెక్టర్ శ్రీ ఎస్. కె. గురుస్వామి స్వాగతము చెప్పారు. వేరు ఉపన్యాసము గవర్నర్ కార్యాలయం చెప్పారు.

ప్రస్తుత సమయంలో గైడ్స్ యింతోసేవ చేయాల్సివుంది

మహబూబ్‌నగర్ కలెక్టర్ ఉద్బోధ

మహబూబ్‌నగర్, నవం 28

దేశానికి సంభవించిన ప్రస్తుతపరిస్థితి సమయములో గర్లు గైడ్సు గొప్పసేవ చేయాల్సివుంటుందని జిల్లాకలెక్టర్ శ్రీ దత్తగిరి ఖురేషి చెప్పారు.

గతశుక్రవారము గైడ్స్‌పాటర్లో జిల్లా శిక్షణ శిబిరము విజేతర్స్ దీక్షకమునకు కలెక్టర్ అధ్యక్షతనహించారు. గైడ్స్ రాష్ట్ర కమిషనర్ శ్రీమతి శేగమ్ వాజిర్ యార్ జంగ్, జిల్లా కమిషనర్ శ్రీమతి మామామిర్జా స్వాగతము చెప్పారు.

సమితి అధ్యక్షుల విరాళం

యుద్ధ నిధియాన్నాము ఉలవరచు కార్యక్రమాన్ని యీమధ్య అధికారి, అనధికార ప్రముఖులు కలెక్టర్ శ్రీ ఖురేషి అధ్యక్షతన సమావేశమై పరిశీలించారు.

ఈ సందర్భమున గద్వాల సమితి అధ్యక్షుడు శ్రీ వి. కె. సత్యారెడ్డి, మానవపాడు సమితి అధ్యక్షుడు శ్రీ టి. చంద్రశేఖరరెడ్డి, కోస్గంగల్ సమితి అధ్యక్షుడు శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి ఒకవేళ గౌరవ దేశభక్తి రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు.

విశాఖపట్నం పౌరస్వత సమితి, మాజీ సంపాదకుడు శ్రీ శశిధర్ భీమరావు గారి బి. ఏ. (తృతీయ) ఈ సంవత్సరపు వార్షిక పరీక్షకు ప్రధాన సంపాదకులుగా శ్రీ వాకాయనమూర్తి గారు రక్షణగాను ఎన్నికైనారు.

చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలు

ఇండియా ఆమోదించడం కష్టమని మలయా ప్రధాని

కౌలాలంపూర్, నవం 28

మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనలు సమంజసంగా లేవని వీనిని భారత ప్రభుత్వం ఆమోదిస్తుందని తాము తలచడం లేదని చెప్పారు.

మలయా పార్లమెంటులో మాట్లాడుతూ వీరు మలయా ఈ విషయంలో పూర్తిగా భారత దేశాన్ని బలపరుస్తున్నదన్నారు.

శ్రీ నంబూద్రిపాద్ విడుదల

న్యూఢిల్లీ, నవం 28

ఢిల్లీ జిల్లా మెజిస్ట్రేటు భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్‌ను విడుదల చేయుటకు ఉత్తర్వులిచ్చారు. నంబూద్రిపాద్ భారత రక్షణ నిధికి ఇందు ఈ నెల 22న అరెస్టు చేయబడినారు.

సరిహద్దు వివాదంలో ఇతరులజోక్యంకూడదన్న వాదనఆంతర్యం

ప్రధానితో సోవియటు దౌత్యప్రతినిధి సమావేశం

న్యూఢిల్లీ, నవం 28

ఇప్పటి సోవియటు రాష్ట్రపతి ఫర్ఫ్ గత రాత్రి ప్రధాని నెహ్రూను కలిశారు. వీరు విదేశ వ్యవహారాల కార్యదర్శి ఎం. జె. దేశాయిని గూడా కలిశారు.

అఫ్ఘనిస్థాన్ రాయబారిగూడా ఎడు ప్రధాని నెహ్రూను కలిశారు.

విదేశ వ్యవహారాల కార్యదర్శిని యు.ఎన్.ఆర్. రావుకారి కలిశారు.

మాజీ జనరల్ కౌలాల్ శిక్ష రద్దు

ప్యారిస్, నవం 28

గతఏప్రిల్‌లో సైనికవ్యవస్థాపనలో మరణదండన విధింపబడిన మాజీ జనరల్ ఎడ్మండ్ కౌలాల్ శిక్షను ప్రెసిడెంటు డిగాల్ నేడు రద్దుచేశాడు.

విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, నవం 28

చైనా తన విస్తరణ విధానాన్ని యథేచ్ఛగా కొనసాగించడానికి వేసే ఎత్తులలో మొదటిది తాను దురాక్రమణ జరిపిన దేశాన్ని ప్రపంచ దేశాల నుండి వేరుచేయడం. ఆ తర్వాత ఆఫ్రికా, ఆసియా రాజ్యాల నుండి వేరుచేసి ఏకాకిగా చేయడం. ఆసియా దేశాల సమైక్యత, ఆఫ్రికా, ఆసియా దేశాల సంఘటితత్వం పేర చైనా ఇట్టి దుస్తంత్రాన్ని కొనసాగిస్తున్నదని భారత విదేశవ్యవహారాల మంత్రాంగప్రతినిధి ఒకరు వివరించారు.

ఇండియా చైనా సరిహద్దు వివాదంలో ఇతర దేశాలు జోక్యం చేసుకోరాదని, ప్రత్యక్ష సంప్రదింపుల జరుపుకోడానికి మాత్రమే వీని మిత్ర దేశాలు తోడ్పడాలని అనడంలో అంతరార్థం న్యాయాన్యాయ విచక్షణ లేకుండా అన్ని దేశాలు "న్యాయంపట్ల, ధర్మంపట్ల" పొసుభూతిని చూపకుండాతుండాలని అనడమే అని వివాదగ్రస్థ రాజ్యాలలో దేనిదిన్యాయమోపెదని విప్పి చెప్పకుండా దేయడానికి వేసే ఎత్తే అని ఈ ప్రతినిధి వ్యాఖ్యానించారు. విదేశవ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఇంకా ఇలా వివరించారు.

చైనా ప్రధాన మంత్రి చౌఎన్ లై ఆఫ్రికా, ఆసియా రాజ్యాల ప్రభుత్వ అధినేతలకు పంపిన నవంబరు 15 వ తేదీనాటి పత్రాలలో ఇలావుంది:- ఇలాంటి సరిహద్దు వివాదాలను పరిష్కరించవలసి వచ్చినప్పుడు ఇండియా, ఆఫ్రికా దేశాల అంతరంగిక సమస్యలేనని ఆసియా, ఆఫ్రికా దేశాలకూ సామ్రాజ్యవాద దేశాలకూ నుర్య ఏర్పడిన వివాదాలు వంటివి కావని మనమువ్వమగా గ్రహించాలని చైనా ప్రభుత్వము భావిస్తోంది. అందువల్ల మనమధ్య అభిప్రాయ భేదాలు రేకెత్తించడానికి సామ్రాజ్యవాద దేశాలు చేసే ప్రయత్నాలవల్ల మనము మోసపోకుండా జాగ్రత్త పడాలి".

సగామూలు మాటల్లో దీని అర్థము ఏమిటంటే చైనా విస్తరణ విధానానికి బలైనవారు ఇతర దేశాలు అనుకున్నట్లయితే ఆ దేశాలు ఆఫ్రికా, ఆసియాకు చెందినవున్న దేశాలు సానుభూతివత్తాను అందజేయకుండా వుండేట్టు చూడడములో ఆఫ్రికా, ఆసియా దేశాలు తమ సమైక్యత పేరిట చైనాకు సహకరించడానికి అని అయిన తోటి దేశానికి తమ సానుభూతి వత్తాసును అందజేసే అవకాశము వుంటుంది. ఈ అవకాశాన్ని కూడా లేకుండా చేయాలన్న ఉద్దేశముతోనే టాంజానియా ప్రధాన మంత్రికి చైనా ప్రధాన మంత్రి శ్రీ చౌఎన్ లై నవంబరు 18వ ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖ పాఠాన్ని నవంబరు 19 వ పీకింగ్ రేడియో ప్రసారంచేసింది. అందులో ఇలా వుంది:-

చైనా-ఇండియాసరిహద్దు వివాదము చైనా-ఇండియాసమస్యముఖ్యముఖ్య రాయబారాల ద్వారానే పరిష్కరించుకోవాలి. అలా అయితేనే అది పరిష్కార సాధ్యం అవుతుంది. ఉభయపక్షాలలోనూ, స్నేహంగా ఉంటున్న మరోదేశం ఈ వివాదములో ప్రత్యక్షంగా తగుమోపడం అంత ప్రయోజనకరం కాదని ప్రధాన మంత్రి నెహ్రూ కూడా తనతో పరోక్షప్రస్తావన చేశారు. ఈ విషయాన్ని ప్రధాన మంత్రి చౌఎన్ లై వ్యక్తపరిచారు. దీని అర్థం ఏమిటంటే చైనా వారు రాక్షసమనుకు బలి అయిన దేశాన్ని ఇతర ఆఫ్రికా ఆసియా దేశాలు ఒత్తిడి చేసి ఆ దేశము చైనాతో ముఖాముఖి [illegible] దిగేట్లు చూడాలని [illegible] మధ్యవర్తిత్వం పుర[illegible] [illegible] అని [illegible] [illegible] [illegible]

[illegible] ఆఫ్రికా ఆసియాలోని [illegible] ఆసియా దేశాలు సమైక్యత పేరిట చైనా [illegible]

ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగుల పరస్పర ప్రయోజనవిధి వార్షిక సర్వసభ్యసమావేశములో ఈనెల 28 వ తేదీన ప్రసంగించారు. ఈ సమావేశములో కార్మిక రవాణా శాఖ మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి గూడా పాల్గొన్నారు.

తెలంగాణాలో అక్రమంగా జరిగిన భూముల మార్పిడి

క్రమ పరచుటను గూర్చి పరిశీలించుటకు కేంద్రోద్యోగి డిసెంబర్‌లో రానున్నట్లు

రెవిన్యూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, నవం 28

1956 మంచి 1961 వరకు తెలంగాణా ప్రాంతములో అక్రమముగా జరిగిన భూములమార్పును క్రమపరచు సమస్యను భారత ప్రభుత్వముతోను ప్రణాళికా సంఘముతోను చర్చించిన పిదప రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి నిన్న ఢిల్లీ నుండి ఇరవటికి తిరిగి వచ్చారు.

అక్రమ మార్పులు ఎన్నిజరిగాయో ఇవుడు చెప్పుట పార్యవడదు అయినా భారీగానే జరిగాయని మంత్రి నేడు విలేకరులతో అన్నారు.

"హైదరాబాద్ కౌల్దారీ, కౌలు పాయ భూముల పట్టాలు క్రింద తహసీలుదారులతో అనుమతి తీసుకోకుండనే లేక క్రమముగా రిజిష్టరు చేయించకుండ యీమార్పులు జరగడం జరిగినట్లు పరిగణించబడుచున్నవి. వీటిని క్రమపరచుటకు రాష్ట్ర ప్రభుత్వము ఇంతకు ముందు తలపెడితే కోర్టులు అడ్డు పెంచింది. క్రమపరచుటవల్ల ఖజానాకు లాభపడతారని కేంద్రము భావించినందున అడ్డుపెంచుట జరిగింది. క్రమపరచుటవల్ల పెక్కు చిన్నకారు రైతులు లాభపడతారని రాష్ట్రప్రభుత్వ వాదన" అని రెవిన్యూమంత్రి తెలిపారు.

తాము కేంద్ర ఉపమంత్రి శ్రీ నిత్యానందమ్‌తోను, ప్రణాళికా సంఘ సభ్యులతోను జరిపిన చర్చల ఫలితంగా సమస్య పరిశీలనకు ఒక ప్రతినిధిని అనాలని కేంద్రం నిర్ణయించిందని, తత్పూర్వ రాష్ట్ర ముఖ్యమంత్రితో గూడ మూ సమస్యపై చర్చిస్తారని, కేంద్ర ఉద్యోగి డిసెంబరు 2వ తేదీ వారంలో యిచటికి వస్తే మాకనబడుతున్నదని మంత్రి చెప్పారు.

ఇండియా అభివృద్ధిపై చైనా దెబ్బతీయ దలచింది

ప్రణాళికల మంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రసంగం

(మా ప్రత్యేక విలేకరి)

కాలకొండ, నవం 28

మన దేశం స్వాతంత్ర్యం పొందినప్పటినుండి నెహ్రూ నాయకత్వంలో అభివృద్ధి ప్రణాళికలద్వారా పురోగమిస్తుంటే చూచి ఓర్వలేని చైనా నాయకులు అప్రకటిత యుద్ధం చేసి కొంత భూభాగాన్ని దురాక్రమించారని కాలకొండ విద్యార్థి సభలో ప్రణాళిక, పంచాయతీరాజ్ మంత్రి డా॥ చెన్నారెడ్డి అన్నారు.

జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థిసంఘానికి డా॥ చెన్నారెడ్డి నిన్న ప్రారంభోత్సవము జరిపారు. ఈ ప్రారంభోత్సవ సమావేశానికి పలు గ్రామాల ప్రజలుగూడ హాజరయ్యారు.

గాంధీ శాంతిమార్గము పరిపుష్టి పథాన నడిపిస్తున్న నెహ్రూ నాయకత్వాన్ని ప్రపంచ దేశాలన్నీ పొగడుతున్నాయి. భారతదేశము చాలా గొప్ప దేశమైనప్పటికీ వాయకత్వాన్ని యెవరూ కొనియాడకుండుకు చైనా మిక్కిలి యీర్ష్యపడి యేవిధముగా నైనా నెహ్రూ కీర్తన విధానాన్ని తగ్గించగలదా అను దురుద్దేశముతో చైనావారు అరిగిందని మంత్రి వివరించారు.

కల్లిలోల్లి స్నేహపు మాటలతో మనలను నమ్మించి హఠాత్తుగా దాడిజరిపి చైనా వారు బుద్ధిచెప్పేరు ప్రజలంతా దేశభక్తి నేడు కొనసాగాలి అందగానిలిచారని అయన చెప్పారు.

చైనా జనాభా చాలాయంది. అందరికీ సరియైన ఆహారము అందవలసివలసిన అవసరము లేదు. ఎందరో ఆకలిగా వేసవిలో హాంగ్ కాంగ్ తరలిపోతున్నారు. ప్రాంతాలకు వలస వెళ్ళుతున్నారని మంత్రి తెలిపారు.

చైనా దురాక్రమణను త్రిప్పి కొట్టేందుకు రైతులు, కార్మికులు యోధులు సేవచేయాల్సి వున్నదని, అధికోత్పత్తియే లక్ష్యముగా కలిగి యుండాలని మంత్రిగారు.

ఉపాధ్యాయుడు సమాజంలో తమకు గౌరవం లేదని, వేతనాలు గూడ స్వల్పమని నికుశ్వాసపడక నేటి పరిస్థితులను గమనించి రేపు పౌరులుగానున్న నేటి విద్యార్థులను తీర్చి దిద్దాలని, స్వరాజ్యమును నిలుపుకొనుటకు విద్యార్థులు ఉంచాలనిన లక్షణాలను ఉపాధ్యాయులు రూపొందించాలని డా॥ చెన్నారెడ్డి తెలిపారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు రౌటువల్లి శ్రీ హనుమంతరెడ్డి జిల్లాలో చేయుచున్న కృషికి ప్రభుత్వ పక్షాన మంత్రి అభినందనలు తెలిపారు.

శ్రీ రౌటువల్లి హనుమంతరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంతో విద్యార్థులు స్థాయి దిగజారి పోతున్నందుకు విచారం వెలిబుచ్చుతూ స్థాయి దిగజారి పోవుచున్నందుకు కారణాలేవో పరిశీలించుటకు ఒక కమిటీని నియమించాలని తెలిపారు.

అంతకుముందు ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. వి. కృష్ణమూర్తి

(చివర పేజీ చూడండి)

ఉద్యోగుల ప్రభుత్వ భీమా నంస్థ

జాతీయ రక్షణ పథకాలలో మిమిపు

న్యూఢిల్లీ, నవం 28

ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ [illegible] రూ. 1.[illegible] [illegible] 12 వ తేదీన [illegible] సర్టిఫికెట్లలో మదుపు పెట్టి [illegible] ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ [illegible] ప్రతిపాదించిన [illegible] 13 [illegible] పెట్టడానికి కూడా [illegible]

నాసర్‌తో శ్రీ ఎ. కె. సేన్ సంప్రదింపులు

సరిహద్దు వివాదంలో భారతప్రభుత్వ అభిప్రాయాల నివేదన

కైరో, నవం 28

భారత న్యాయశాఖ మంత్రి ఎ. కె. సేన్ ఇండియా చైనా సరిహద్దు వివాదంపై ఐక్యరాజ్యసమితి రిపబ్లిక్‌కు భారత ప్రభుత్వ దృక్పథాన్ని వివరించేందుకు నేడు ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వివాదాన్ని పరిష్కరించి ప్రస్తుత పరిస్థితి తెచ్చిపెట్టింది చైనా యే కాని భారతదేశ [illegible] ఈ వివాదం గౌరవప్రదంగా పరిష్కారమవాలంటే భారత ప్రభుత్వం కోరుతున్నదని శ్రీ సేన్ తెలిపారు. [illegible] ఈ సమస్య [illegible] తీర్చాలంటే [illegible] ఆఫ్రికా ఆసియా దేశాలు సమైక్యత పేరిట చైనా [illegible]

[illegible] పూర్తిగా పరిశీలన తీసుకుని [illegible] ఆఫ్రికా, ఆసియా దేశాలు సమైక్యత పేరిట చైనా [illegible] దేశం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని చెప్పారు. వీరు.

శ్రీ సేన్ భారతవిదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ, వేరు ప్రెసిడెంట్ పాలస్తీనా రాయబారి వేరు ఆర్. కె. నెహ్రూయు. ఎ. ఆర్. అధ్యక్షతన విదేశ వ్యవహారాల మంత్రి అభిప్రాయ కలిశారు. ఈ తను ప్రసిడెంట్ నాసర్‌కు భారతప్రధాని పంపిన సందేశాన్ని అందజేశారు.

ఐ లక్షల మంది పంజాబ్ మహిళలకు కూడా శిక్షణ

మాతృభూమి రక్షణకు 20 లక్షలకుపైగా ప్రజలకు సైనిక శిక్షణనిస్తున్నట్లు కైరాన్ వెల్లడి

చండిగఢ్, నవం 28

పంజాబ్‌లో పౌర రక్షణ, హోంగార్డులు, రక్షాదళ విభాగాల క్రింద 2 లక్షల మంది మహిళలకు శిక్షణ ఇవ్వబడుతుంది.

పంజాబ్ రాష్ట్రంలోని 20 లక్షల మంది సుదృఢ వ్యక్తులకు సైనిక శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం తలపెట్టింది. వారిలో యీ రెండు లక్షల మంది మహిళలు కూడా చేరి ఉన్నారు.

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాపసింగ్ కైరాన్ నిన్న ఒక ఇంటర్వ్యూలో యీ వివరాలు తెలుపుతూ ప్రజలకు సైనిక శిక్షణనిచ్చే కార్యక్రమం పాక్షికంగా మొదలైంది ప్రారంభించారు. సత్వరమే లక్ష్యాన్ని చేరుకోడానికి దళంవారీగా యీ కార్యక్రమం సాగుతుందట. మాతృభూమి రక్షణకై పంజాబ్ ప్రజలను కొంత ప్రాంతాల్లో నివసిస్తున్న వారినికూడా శారీరకంగా మన్నుదృఢంగా ప్రకటగా ఉంచడానికి శిక్షణ ఉద్దేశించబడింది.

మహిళలకు కూడా తుపాకీలు అభ్యాసం ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి కైరాన్ ఒక ప్రశ్నకు జవాబుగా తెలిపారు.

చైనాగెంటివేతకు ఇండియాకృతనిశ్చయం

జాన్ టిల్మి వివరణ

లండన్, నవం 28

భారతదేశము చైనాదురాక్రమణదారులను తరిమివేసి తమ భూభాగాలను వారినుండి కొనుటకు కృతనిశ్చయమైనదని ఎంతటి పెద్ద యుద్ధానికైనా భారతదేశము సిద్ధమవుతున్నదని భారతదేశానికి వెళ్ళివచ్చిన బ్రిటిష్ పార్లమెంటరీ సభ్యుడు జాన్ టిల్మి ఇక్కడ తెలిపారు.

అవిరళంగా యు. ఎస్. సహాయం

న్యూఢిల్లీ నవం 28

మూడవప్రణాళిక పథకాలకు యునైటెడు స్టేట్సు ఇస్తానన్న ఆర్థిక సహాయం కాక భారత దేశ రక్షణకు సంబంధించిన వివిధ ఉత్పత్తి పథకాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తుందని విశ్వసనీయముగా తెలుస్తున్నది.

యునైటెడు స్టేట్సు అదనముగా ఇచ్చే ఈ సహాయము వివరాలు త్వరలోనే రూపొందించబడతాయి.

మనకే భద్రత, సుస్థిర స్వాతంత్ర్యం
ఎనలేని శ్రమయే దాని తాత్పర్యం

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

1 జనవరి నుండి 10 ఫిబ్రవరి 1963

నేటినుండే మీ స్టాల్ కొరకు పూనుకొనండి

స్టాల్స్ కొరకు దరఖాస్తు [illegible] కు

ఆఖరు తేదీ 31 డిసెంబర్ 1962

అస్సాం ప్రభుత్వం భద్రతా చర్యలు

కాందిశీకుల్లో చైనా గూఢచారులు లేకుండా జాగ్రత్తలు

తేజ్‌పూర్, నవం 28

వేసామండివద్ద కాందిశీకులలో చైనా గూఢచారులు లేకుండా చూచేందుకు చైనా వారసత్వముకల ప్రజల రాక పోకల పరిమితములచేసేందుకు అస్సాం ప్రభుత్వం పటుభద్రతా చర్యలు తీసుకున్నది.

కామెంగ్, నియాంగ్, లోహిత్, సుబాంస్రీ డివిజన్‌లనుండివచ్చే కాందిశీకులు పరిమింపబడుతున్నారు. కామెంగ్, లోహిత్ డివిజన్‌లు తొట్టుకుదాని నుండి దారావు బయు లేకుండికొన్నవి కాందిశీకులు అస్సాంలేరారు.

కెన్నడీ-మాక్మిలన్‌ల సమావేశం

వాషింగ్టన్, నవం 28

ప్రెసిడెంట్ కెన్నడీ బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ బహామాస్‌లో డిసెంబర్ 19, 20 తేదీలలో జరుపబోవు సమావేశమును వ్యవస్థీకరిస్తారు.

Joshina brings fast and lasting relief. It eases bodily aches and feverish feeling, and quickly builds body's defences against cold.

Hamdard Dr. Hakim Saiyid Palna

స్త్రీ పురుషులకు

శుభవార్త

ఈ దివ్యమైన 24 గంటలలో తమ పరిపక్వత శరీరము తిరిగి తమ పూర్వోన్నత శరీరమును పొందవలెనన్న జాన్ రావా గారితో కలసి సంప్రదించి సంతృప్తి ఆరోగ్యం పొందండి. వ్యాధి ఏ కారణముల్లో వచ్చినా వారికి వుండవలసిన ప్రత్యేక గ్యారంటీ చికిత్స పొందండి. వీర్యవృద్ధినమఱియు శక్తి పొందండి. వరముల అలసిపోవత, ఇలా స్త్రీలకు అహిమ్మ సంబంధమైన అనేకబాధలు. డబ్బులు జాగ్రత్తతో పరిశీలించగలరు.

వేళలు :- ఉ॥ గం॥ 8 నుండి 1, సా॥ 4 నుండి 9-30.

రానా మెడికల్ హాల్

చైతన్యం పి.ఎ. బస్టాండు ఎదుట, జాబాయగూడ, హైద్రాబాద్.

గొప్ప వేలం అమ్మకం

ఆబిడ్‌రోడ్‌లోని పార్టింగ్ పోస్టాఫీసు యొక్క పడగొట్టబడిన భవనపు నిర్మాణపు వస్తువులను

2-12-1962 ఆదివారం

ఉ॥ 10-0 గం॥

వేలంలో అమ్మబడును

పెద్ద మొత్తములో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, జానములు, తలుపులు, కిటికీలు, పెద్ద బరక్ దూలములు, గర్డర్లు, ఫ్లాట్‌బల్ తలుపుగేట్లు, ట్రస్సీలు, మంగుళూరు కవేలీలు, పాలాడ్ రాళ్ళు మరియు ఇతర నిర్మాణపు వస్తువులు గలవు.

ప్రతిరోజు ఉ॥ 10-0 నుండి సా॥ 5-0 గం॥ వరకు తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్ - ఆక్షనీర్స్ ఫోన్: 5111.

శుభకృత్ సం॥ మార్గశిర శు॥ విదియ
సా॥ 1-41 మూల రా॥ 12-58
ఉ॥ 8-17 మొ॥ 9-57 వరకు
రా॥ 11-18 మొ॥ 12-53 వరకు
(శాలివాహన శకము: 8-9-1884)
29-11-1962 గురువారము

"శూల మ్రగత నెత్తి
యెచ్చోటనున్న వాఁడు
భార్గవుడనుచుదుర్వార
కోపవిషకుఁ డగుటయు
వాతఁడు వెఱచి చాల
దూరముగ బోయి
తుప్పలఁ దూలియుండె."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35230

29 నవంబర్ 1962

గురువారము

విదేశాలకు మన ప్రతినిధి వర్గాలు

—[o]—

నేఫా, లఢక్ ప్రాంతాలలోని యుద్ధరంగపు భౌగోళిక పరిస్థితి మనకు అనుకూలముగా లేనందు వలన, చైనా కమ్యూనిస్టు ముష్కరులు అకస్మాత్తుగా దాడి చేసినందువలన మనకు మొదట్లో కొన్ని నష్టాలు సంభవించినవి. విరుచుకు పడుతున్న రాశాని శత్రుమూకలను సరిహద్దులను దాటకుండా నిలిపి ఉంచలేక పోయినాము. యుద్ధరంగములో అనుసరించిన పథకమునే, వ్యూహమునే కమ్యూనిస్టు చైనా దౌత్య రంగములోను ప్రవేశపెట్టినది. మెరపు దాడిచేసినట్లు హఠాత్తుగా యుద్ధవిరమణ ప్రతిపాదనలను ప్రకటించి మన దేశాన్ని చిక్కులపాలు చేయడానికి, చికాకు చేయడానికి కమ్యూనిస్టు చైనా తలపెట్టినది. దౌత్య రంగాన్ని గూడ మనదేశానికి ప్రతికూలముగా చేయాలని కమ్యూనిస్టు చైనా పన్నాగము. కాము యుద్ధానికి వ్యతిరేకులమని, శాంతియుత సంప్రదింపులకు సంసిద్ధులమని ఆఫ్రికా, ఆసియాలలోని దేశాలను మభ్యపెట్టి మోసగించడానికి యీ యుద్ధవిరమణ కుటిల ప్రయత్నము. తనంతట తాను గా, యేకపక్ష యుద్ధవిరమణను ప్రకటించినది గనుక కమ్యూనిస్టు చైనా శాంతినే వాంఛించుచున్నదని ఆసియా, ఆఫ్రికా దేశాలు భావించగలవని పెకింగు నియంతల అభిప్రాయము. కాబట్టి యుద్ధవిరమణ ప్రతిపాదనల వెనుక మన్న విషాన్ని, మోసాన్ని బట్టబయలు చేసినచో ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు కమ్యూనిస్టు చైనా వలలో చిక్కుకొనకుండా జాగ్రత్త పడగలవని చెప్పవచ్చును. ప్రస్తుతము భారత ప్రభుత్వము ఆరు ఆసియా, ఆఫ్రికా దేశాలకు పంపించిన రెండు ప్రతినిధి వర్గాల ముఖ్యోద్దేశము కమ్యూనిస్టు చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలలోని కాపట్యాన్ని బయటపెట్టడమే.

సమైక్య అరబ్ రిపబ్లికులో అధ్యక్షుడు నాసర్‌ను, ఘనాలో అధ్యక్షుడు నుక్రుమాను కలుసుకొని భారత ప్రభుత్వ విధానాన్ని తెలుపుటకు కేంద్రనాయకశాఖ మంత్రి శ్రీ అశోక్ సేన్, విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూలతో కూడిన ఒక ప్రతినిధి వర్గము బయలుదేరి వెళ్ళినది. విదేశాంగ శాఖలో మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్, విదేశ వ్యవహారాల శాఖలో చారిత్రక విభాగపు అధిపతి శ్రీ గోపాల్ గారలు సభ్యులుగా మరొక ప్రతినిధి వర్గము కాంబోడియా, ఇండొనీషియా, బర్మాదేశాలకు బయలుదేరినది. ఈ రెండు మన్నున్న రాధికారాల ప్రతినిధివర్గాలు అరబ్ రిపబ్లికు, ఘనా, బర్మా, కాంబోడియా, ఇండొనీషియా, సింహళము ఆరుదేశాలు డిసెంబరు మొదటివారములో భారత-చైనా వివాదాన్ని గూర్చి చర్చించుటకు కొలంబో లో సమావేశ మగుచున్నవి. ఈ సమావేశానికి ముందుగా నే యీ ఆరుదేశాల అధినేతలను కలుసుకొని వారికి కమ్యూనిస్టు చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలలోని బండారాన్ని వెల్లడించడానికి యీ రెండు ప్రతినిధివర్గాలు ప్రయత్నించ గలవు. ఈ ప్రతినిధి వర్గాల కృషి సఫలము కాగలదనియు, కమ్యూనిస్టు చైనా ముష్కరుల కల్మష ప్రచారము విఫలము కాగలదనియు గట్టిగా నమ్మవచ్చును.

వరంగల్ నగరము అవసరాలు

ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీయస్.యం.శ్రీనగేశ్ వరంగల్లువగరానికి వెళ్ళినప్పుడు తమకు ఇరవిన పౌరసన్మానమునకు సమాధానముగా మాట్లాడుచు వరంగల్ నగరానికి సురక్షితమైన నీటిసరఫరా, డ్రయినేజి పథకాల ఆవశ్యకత గలదని చెప్పినారు. వరంగల్ నగరపు అభ్యున్నతి స్థితిని, ప్రాథమికమైన అవసరాలను గుర్తించి నందుకు శ్రీశ్రీనగేశ్ గారిని ప్రత్యేకముగా అభినందించక తప్పదు. తెలంగాణ ప్రాంతములో హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల తరువాతి స్థానము వరంగల్లు నగరానిదే; వైశాల్యములోనేగాక జనసంఖ్యలోను వరంగల్లు ప్రధానమైన నగరము; రెండు రైల్వే స్టేషనుల కేంద్రము. వరంగల్‌లో ఉన్నన్ని కళాశాలలు రాజధాని నగరమును మినహాయించినచో, రాష్ట్రములోని మరేనగరములోను లేవని చెప్పవచ్చును. ఆర్థికముగా, రాజకీయముగా వరంగల్ ప్రాముఖ్యతను గూర్చి ప్రత్యేకించి చెప్పవలసినపనిలేదు. అయినప్పటికిని వరంగల్ నగరములో పౌర అవసరాలపట్ల చూపబడుచున్న అశ్రద్ధ, నిర్లక్ష్యము తీవ్రముగా నున్నవి. నీటి సరఫరా, డ్రయినేజి ప్రాథమికమైన అవసరాలు- వీటిపట్ల గవర్నరుగారుగూడ వ్యాఖ్యానించవలసి వచ్చినది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, వరంగల్ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు యీ విషయములో తగు శ్రద్ధను కనబరచి సత్వరముగా, కనీసము తిరిగి గవర్నరుగారు వరంగల్‌ను దర్శించడానికి ముందు-తగు కట్టుబిట్టాలను చేయగలరని విశ్వసించుచున్నాము.

పంజాబ్‌లో మరో నల్గురు కమ్యూనిస్టుల అరెస్టు

చండీగఢ్, నవం 28

పంజాబ్‌లో నిన్న మరో నల్గురు కమ్యూనిస్టులు అరెస్టయ్యారు. ఈ అరెస్టులతో యిత్తడి ఏడు మంది పంజాబ్‌లో నిర్బంధింపబడ్డారన్న మాట. నిన్న అరెస్టయినవారిలో ఒక ఎమ్.ఎల్.ఎ కూడా ఉన్నారు.

పాకిస్తాన్ ప్రాస్వదృష్టి

కెనడా, స్కాండినేవియా పత్రికల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, నవం 28

ఇండియాకు వర్తిమాన రాజ్యాలు చేస్తున్న మిలిటరీ సహాయం విషయములో పాకిస్తాన్ వైఖరిని విమర్శిస్తూ కెనడాపత్రిక స్టార్ ఆఫ్ టొరాంటో అనే పత్రిక సంపాదకీయంలో ఇలా వ్రాసింది:- ఈ చైనా-ఇండియాల యుద్ధం సందర్భంలో అతి ఆశ్చర్యకరమైనది, ఆశాభంగం కలిగి రేది ఏమిటంటే పాకిస్తాన్ ప్రభుత్వం ప్రవర్తిస్తున్న విపరీతమైన ప్రాధాన్యతే. చైనా దురాక్రమణవల్ల భారతదేశానికి కలుగుతున్న ప్రమాదం పర్వతంవలె కనిపించినా కూడా ఇండియా గుర్తించడానికి ఇదు లు కనిపిస్తున్నవి. భారతదేశ రక్షణకార్యక్రమాలు అటంకము కలిగించకుండా ఇండియాకు బ్రిటన్ చేస్తున్న సైనిక సహాయం విషయంలో తీవ్రంగా అభ్యంతరపడ తెలియజేశారు.

పశ్చిమరాజ్యాలు సరఫరా చేస్తున్న ఆయుధ సామగ్రిముఖ్యముగా భారతదేశం సైనిక పాటవం పెరిగి తర్వాతా పాకిస్తాన్‌కు ముప్పుకూడా పెరిగిందన్న పాకిస్తాన్ వాదాన్ని ప్రస్తావిస్తూ ఆ పత్రిక ఇలా వ్రాసింది:- చైనీయుల దురాక్రమణ యా వత్తు ఉపద్రవాలనికి ప్రమాదకరం. ఈ ప్రమాదం ముందు కాశ్మీరు వివాదం అతి స్వల్పమైంది. హిమాలయ పర్వతాలలో రక్షణ లేదని విశ్వేదంచేసి చైనీయులు ఉత్తర భారతపు మైదానాలలోకి ముసుగులోని వచ్చినట్లయితే అప్పుడు పాకిస్తాన్ కూడా దండయాత్రకు గురిగావాలి ప్రమాదం వుంది. భారతదేశం పతనమైపోతే తామకూడా ఎక్కువకాలం నిలవలేకపోవని పాకిస్తాన్ గ్రహించాలి. కాని ప్రస్తుత పాకిస్తాన్ విధానం అలాంటి ముప్పును మరింత నన్ని హితం చేయడానికే తోడుపడుతోంది. తన పొరుగుదేశముతో పాగుతున్న దీర్ఘకాల వివాదాన్ని పురస్కరించుకొని ఇండియాతన సైన్యాలలో ఎక్కువభాగాన్ని పాకిస్తాన్ సరిహద్దుల వెంబడి మోహరించి వుంచింది పాకిస్తాన్ ప్రతిఖాల సైనికశక్తి భారతదేశంతో సైన్యాలమధ్యకడ్డుగా నుంచి ఉపయోగించి ఉత్తర సరిహద్దు రక్షణకు ఉపయోగించుకోవడానికి వీలులేకపోతోంది. ఈ సైన్యాలనుకూడా అక్కడికి పంపివస్తుయితే పరాజయానికి ఇదులు తప్పక దారితీయనే సిద్ధించే అవకాశం వుంది.

ఈ పరిస్థితిలో ఇండియా-పాకిస్తాను మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి ఇతర శాంతి పథకాలు రాజ్యాలు ప్రయత్నించినట్లయితే అది ఎంతో మేలు చేసినవి అవుతాయి. అలాగా ప్రస్తుతపరిస్థితులలో కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడం అసంభవమే కావచ్చు. కాని కాశ్మీరుముగా ఏదో యథాతథపు ఏర్పాటు కుదర్చగలిగినట్లయితే తన సైన్యాలను ఉత్తర సరిహద్దున కేంద్రీకరించడానికి ఇండియాకు వీలుఅవుతుంది. ఇలాంటి ఏర్పాటు కుదర్చడం అసంభవమేమీ కాదు. ఉభయదేశాలతోనూ స్నేహంగా వుంటున్న కెనడా ఇలాంటి ఏర్పాటు ఎర్పడ వేయడానికి అవాళా ముద్రవ్రగిగావలిసేస్తే బాగుంటుంది.

స్విట్జర్ లెండ్ పత్రిక ఖండన

భారతదేశానికి పాశ్చాత్య దేశాలు చేస్తున్న ఆయుధ సహాయానికి అడ్డంకులు కల్పించేందుకు పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నం అత్యంత ప్రమాదకరమైందని ప్రముఖ స్విట్జర్లాండు వార్తాపత్రిక "న్యూజ్యూరిచర్ జైతుంగ్" సంపాదకీయంలో వర్ణించింది.

ఆ పత్రిక యిలా యిలా వ్రాసింది అనుకోకుండా వచ్చిన అవకాశాన్ని పూర్తిగా, వ్యవస్థాపితి వినియోగించుకునేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం వెనుకాడలేదు. ప్రాచ్యదేశాలలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి ఉద్దేశంతో పశ్చిమ పాశ్చాత్యదేశాల కూటాలలో పాకిస్తానుకు ప్రాధాన్యతనివ్వాలని, తన సరిహద్దుల విషయంలో హామీని కోరేందుకు భారతదేశంపై దాడి జరిపిన పిమ్మటగుల్ పాకిస్తాను ప్రత్యక్ష సంబంధం పెట్టుకుంది. పాకిస్తాను అధ్యక్షుడు, అయూబ్‌ఖాన్ హామీ యివ్వవలసిందని కోరుతున్న సరిహద్దు రేఖను గురించి కాని, చర్చించబడుతున్న యితర విషయాలను గురించికాని సమాచారమేమీ తెలియడంలేదు.

చైనా కమ్యూనిస్టు దురాక్రమణదారులతో పాకిస్తాను రాజీ, మధురపదోణులు పాశ్చాత్య సైనిక కూటములకు ఇబ్బందులు తెస్తాయి. ఇప్పుడు జరుగుతున్నదేమంటే, ఆసియాలోనూ వున్న భారతదేశానికి పాశ్చాత్య దేశాలు సహాయపడకుండా చూసేందుకు పాకిస్తాను అనుసరిస్తున్న ప్రయత్నాలు ప్రమాదకరమైనవి. ఇందువల్ల భారతదేశానికి పాలి ఆపగడ్డ సమీపించినట్లయితే పాశ్చాత్య దేశాలు సహాయపడకుండా కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడం కష్టతరమవుతుంది."

మహిళలకొరకు మొబైల్ క్యాంపు

గంజాల్ గ్రామములో నిర్వహణ

నిజామాబాద్, నవంబర్ 28

మేడుపల్లి మండలి బ్లాక్‌కు చెందిన గంజాల్ గ్రామములో మహిళలకొరకు యీనెల 17 నుంచి 19 వరకు 3రోజులపాటు మొబైల్ క్యాంపు నిర్వహించబడినది. నిజామాబాదు జిల్లా పరిషత్తు మహిళాసభ్యురాలు శ్రీమతి శ్రీదేవి క్యాంపుకు ప్రారంభోత్సవం చేశారు. కూరగాయల పెంపకము, గృహ నిర్వహణ, వర్మింగ్, పిల్లల పోషణ, కోళ్ల పెంపకం, వంటవారం, చిన్న మొత్తముల పొదుపు మొదలైన వాటిలో మహిళలకు శిక్షణ యివ్వబడినది. పాయంత్రము క్యాంపులో శిక్షణ పొందవచ్చిన స్త్రీలకొరకు ఆటలు నిర్వహించబడ్డాయి. రాత్రిందుపాంస్కృతిక కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన తంబచిత్రప్రదర్శనలు యేర్పాటుచేయబడ్డాయి. సందర్శకులకు యీ కార్యక్రమాలను అవగాహనతో తిలకించారు.

క్యాంపుముగింపు రోజున శిక్షణ పొందిన మహిళలకు పదుగురికి సమితి ఉపాధ్యక్షులు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో 12 లక్షలు సేకరణ

ముఖ్యమంత్రికి అందిన సమాచారం మొత్తం

హైద్రాబాద్, నవం 28

జాతీయ రక్షణ నిధికిగాను గత రాత్రివరకూ ముఖ్యమంత్రికి నగదు రూపంగా చెక్కుల రూపంగా 12 లక్షలకుపైగా చేకూరినట్లు నేడుతెలుపబడింది.

నిన్న చేరిన నిధిసమాచారములో పశ్చిమ గోదావరి జిల్లా నుండి 2 లక్షలు 80 వేలు. వాల్టు పత్రాలిమిల్లుల నుండి 18 వేలకుపైగాను ఉన్నాయి.

రాష్ట్రసంపాదిత ఉపసంఘ అధ్యక్షుడు గవర్నర్ సమక్షి రేడియోపెట్టెలు, సిగరెట్లు, దస్తావేజులు, దుప్పట్లు, మిన్నులు మొదలైన అనేకం అందాయి.

వస్తురూపేణ-బహుమతులు బహుమతులు

నాన్నదులు

బహుమతుల వ్యయాన్ని రక్షణ నిధికి వినియోగించాలని నారాయణగూడా బాలికల పాఠశాలవారి నిర్ణయం

హైద్రాబాద్, నవం 28

నారాయణగూడా గర్ల్స్ మరియు సర్వన్ హాయ్యర్ సెకండరీ స్కూలు వార్షిక క్రీడోత్సవాలు యీ నెల 24వ తారీఖు. శ్రీమతి రామలక్ష్మమ్మ ప్రభాకర్‌రెడ్డి యీ సందర్భంలో బహుమతి ప్రదానం చేశారు. క్రీడోత్సవ సమావేశములో ప్రధానోపన్యాసకులు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి పద్మావతి మాట్లాడుతూ ఆటలు ఆడుచు బహుమతులు పొందుటకు బదులు వస్తు రూపేణ బహుమతులు యివ్వ వద్దని విద్యార్థినులకు విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిని విద్యార్థినులు హర్షధ్వానాలతో ఆమోదించారు. ఈ సందర్భంలో పాఠశాల విద్యార్థినులు ఆడిన నాటకం ప్రేక్షకులను ఆకట్టుకొన్నది. ఆ నాటకం ద్వారా వచ్చిన ఆదాయం రక్షణ నిధికి అందజేయబడ్డది. ఈ సందర్భంలో పాఠశాల విద్యార్థినులు ఆడిన నాటకం ప్రేక్షకులను ఆకట్టుకొన్నది. ఆ నాటకం ద్వారా వచ్చిన ఆదాయం రక్షణ నిధికి అందజేయబడ్డది.

ఖిలాయ్ ప్లాంటు పాలకవర్గం విరాళం

రక్షణసర్టిఫికెట్లుగా పన్నెండు లక్షలదాకా మదుపు

భోపాల్, నవం 28

ఖిలాయ్ ఉక్కు కర్మాగారం పాలకవర్గంవారు ఇప్పటికి జాతీయ రక్షణ సర్టిఫికెట్లుగా పన్నెండు లక్షల 88 వేలు మదుపుపెట్టారు.

నిన్నటిదాకా ఖిలాయ్ ప్లాంట్ నిల్వింది, కార్మికుల పనిగంటలు రోజూ ఆరుగంటల మేరకు పొడిగించబడ్డాయి.

అమెరికా సాయానికి షరతులు ఏమీ లేవు

పాకిస్తాన్ అమెరికా నిర్ణయాన్ని గ్రహించలేకపోవడం విచారకరమని హారిమన్

న్యూఢిల్లీ, నవం 28

చైనాదండయాత్ర వెనుకోడానికి భారతదేశానికి అమెరికా ప్రభుత్వం సమకూర్చేస్తున్న ఆయుధాలు ఇతర సైనిక సామగ్రికి గాను ఎట్టి రాజకీయ షరతులూ విధించబడడంలేదని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు అవరిల్ హారిమన్ నేడిక్కడ ప్రకటించాడు.

హారిమన్ నేడు విలేకరులగోష్ఠిలో పాల్గొన్నాడు. పలువురు స్వదేశీ విదేశీ విలేకరులు పాల్గొని ప్రశ్నలువేశారు. ఇండియా తన విదేశాంగ విధానాన్ని మార్చుకొనుటలోదానికి ప్రోత్సాహ్యత కలిగిస్తుందనీ, అమెరికా ఆయుధసమకూర్పులు వలన ఇండియానికి విదేశాంగ వైఖరిలో మార్పుతో అమెరికా లోరడం లేదనీ హారిమన్ పలు ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

ఇండియాకు ఆయుధ సహాయము జరపాలన్న నిర్ణయాన్ని అమెరికాతీసుకోడం విషయం విజ్ఞతతో కూడినదేనని హారిమన్ పేర్కొన్నారు. ఇండియాకు ఆయుధ సహాయం ఇవ్వడముద్వారా ఇండియానే కాక, పాకిస్తాన్‌ను వారికి అమెరికాను కూడా రక్షించడం జరుగుతున్నదని హారిమన్ తెలిపారు.

అమెరికా యీవాడు కానిస్తున్న సహాయం స్వేచ్ఛా ప్రపంచ భద్రతకు సహాయమన్న మాట. ఉద్భవిస్తూంటే పాకిస్తాన్ పరిశీలించకుండా విచారము వ్యక్తపరచడంతన్న ఇంకేమీలేయడానికి హారిమన్ స్పష్టం చేశారు.

హారిమన్ కావల్సిందల్లా జయజయదేవు తున్నాడు. నేటి ఉదయం ఆయన పత్రికా ప్రతినిధులతో తుదిసారి సమావేశమై చప్పట్లు అరిపాడు. అంతకు పూర్వం ఆయన పార్లమెంటు సభ్యులను గూడా కలిశాడు

ఓఖ్లా ఉత్పత్తి శిక్షణ కేంద్రం

పశ్చిమజర్మనీవిదేశాంగమంత్రి సందర్శన

న్యూఢిల్లీ, నవం 28

ఓఖ్లాలో పశ్చిమ జర్మనీ సహకారంతో నడిపేస్తున్న సమూహ ఉత్పత్తి, శిక్షణకేంద్రాన్ని పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి డాక్టర్ గెర్‌హార్డు స్కోడ్రర్ నిన్న ఉదయం సందర్శించారు. జాతీయ లఘు పారిశ్రామిక సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. సుందరం, ఆ సంస్థ కార్యదర్శి, శ్రీ వి.డి. మల్హాన్‌కర్, యీ కేంద్రం ఉద్యోగులూ ఆయనకు స్వాగతం చెప్పారు.

ఆ కేంద్రంలో వివిధ శాఖలకు అధ్యక్షత వహిస్తున్న జర్మన్, భారతీయ సాంకేతిక నిపుణులను పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రికి పరిచయం చేశారు. అతనుతో డా॥ స్కోడ్రర్ కార్యాలయాలను, శిక్షణార్థులు పని చేస్తున్న తీరును చూశారు.

పంజాబ్ కమ్యూనిస్టు పార్టీ కార్యాదర్శి అరెస్టు

జలంధర్, నవం 28

పంజాబ్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సర్దార్ హరికిషన్‌సింగ్ సర్జిత్ నేడు అరెస్టుచేయబడ్డాడు. రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శులు మరి ఇద్దరుకూడా నేడు అరెస్టుచేయబడ్డారు. వారు: సర్దార్ సత్వంత్‌సింగ్, సర్దార్ గురుబక్‌సింగ్ అత్త.

చైనా రైతులు మోసపోయినతీరు

న్యూఢిల్లీ, నవం 28

దగాకోరుతనం, వంచనా చైనా రైతులకు చెప్పకుండా పెట్టిన నిర్బంధపు ప్రసంగమంతా గుర్తించింది ఆ కథలలో చైనాకు సంపూర్ణత్వం ఎలా వచ్చిందో! చైనా వారి దగాకోరుతనం, వంచనా మోసం బయటి ప్రపంచం ఇప్పుడే తెలుసుకున్నది. కాని తుకథలను వారు స్వదేశములోనే ముందు ప్రచారం చేశారు. రైతులకు ప్రాధాన్యము వహిస్తున్నామని చెప్పుకునే చైనా ప్రభుత్వమే తన రైతులపై యీ కథలను ప్రచారంచేసింది.

రైతులపరుగుపరుగునమే చైనాప్రజలను చైనా వాయకులు చెప్పుకున్నారు. ఆ వాయకులకు చైనా రైతుల పాదధూళి బాధలు తెలుసు. చైనా రైతుల దీర్ఘకాల దురవస్థలనీటిని చైనా వాయకులకు కాదకలిగించింది- కొత్త పాలకులు రైతులపాలిట శామధేనువులనని పటించారు. కొత్త ప్రభుత్వము కొంగొత్త వ్యవసాయ పథకాలను అమలు పరుపగలదనీ, తొన్ని, పళ్ళు, కాయగూరలు పండిస్తామనీ, పాడి పశువులు పశువులపెంపకం పెంచుతామనీ, చేపల రేవులు యేర్పడగలవని వాయకులు రైతులకు కుప్పలు వాగ్దానాలు చేసి మత్స్య పెట్టారు. రసాయనిక ఎరువులు కుప్పలుగా కురిపించి భూములను బలిసేయుము చేస్తామని చెప్పారు. చైనా రైతులు యివన్నీ నమ్మారు. వారందరూ "మీరు చెప్పే వ్యర్థసిద్ధాంతం పాటించడం వల్లా, మేము కష్టపడి పనిచేస్తాం. పశ్చాత్తాపం మేము ఎట్టి కాగాలనయినా చేస్తాం" అని పాలకుల వద్ద గారు. దురదృష్టవశాలయిన పాలకులు అన్నారుగదా" "మీ భూములను పశువులను, కోళ్ళను అప్పగించండి: మీ పిల్లలను వదిలివేయండి" నిరసంగు కార్మికదుస్తులను ధరించండి: ప్రొద్దుటి ముంచి సాయంత్రము వరకూ పనియే మీ పరిపక్వత టంగా తినండి పిల్లాదులు పనిపనికిరావు" అన్నారు

అతి స్వల్ప కాలంలోనే ఈ గారడీ అయిపోయింది వ్యవసాయ పథకాలు కాగితంమీదవుండే పథకాలేనని చైనా రైతులు గ్రహించారు. నిజం బయటపడింది. అంతకు గారడీని తెలుసుకున్నారు. దేశంలో ఎక్కడ చూచినా అన్నీ వస్తువులూ కొరతగా వేపుగ్గాయి నియ్యం కొద్దిగా వున్నాయి. మాంసం, కోడిగుడ్లు అవసరేవు. కాపింగ్, నిక్సాంగ్, క్యాయాంగ్, అప్పైగా పట్టణాలలో రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలమాట చెప్పనక్కరలేదు రైతులు అల్పర్యవధ సాగారు.

చైనా దిగుమతుల జాతీయాదాయం నిజం బయటపడింది. రసాయనిక ఎరువులకోసం ప్రభుత్వం పశ్చిమ యూరప్ ఉత్తర ఆఫ్రికాలనుంచి రసాయనిక ఎరువులను భారీ ఎత్తున దిగుమతి చేసుకుంటున్నది. దేశంలోని ఫ్యాక్టరీలు మూసివేసి వున్నాయి. విదేశాలలోని చైనీయులను ప్రతి టన్ను రసాయనిక ఎరువుకు డబ్బు చెల్లించాలని, అని చైనా భూభాగంలో జారి ఇంధనపు లకు పంపుతానని అన్నారు. కాని ఎవరూ ఈ విషయం పట్టించుకోలేదు

స్వదేశంలోని తమ రైతులపై ప్రయోగించిన దగాకోరుతనం, వంచనా మోసపు కథలను చైనా యీవాడు భారతదేశానికి విస్తృతపరిచింది.

జెట్ విమాన ప్రమాదములో 97మందిమృతి

లిమా (పెరు), నవం 28

పెరూలిమా నుండి లోయింగ్ 707 జెట్ విమానము యిక్కడికి 45 మైళ్ల దక్షిణానగల మాలా అనుచోట కూలి పడినప్రమాదములో మొత్తము97మంది చనిపోయారని నేడు తెలుపబడింది.

దీనితో యిప్పటికి లోయింగ్ 707 జెట్ విమాన ప్రమాదాలసంఖ్యలోకు పెరిగింది.

ఈ విమానము రిడియోమంతి బస్ పంబలిస్‌కుపోతుండగా ఈ ప్రమాదము జరిగింది. విమానము పూర్తిగా ధ్వంసమై పోయినదనీ ప్రయాణికులెవరు లేరని కూడా తెలుస్తున్నది.

అమెరికా సాయానికి షరతులు ఏమీ లేవు

పాకిస్తాన్ అమెరికా నిర్ణయాన్ని గ్రహించలేకపోవడం విచారకరమని హారిమన్

న్యూఢిల్లీ, నవం 28

చైనాదండయాత్ర వెనుకోడానికి భారతదేశానికి అమెరికా ప్రభుత్వం సమకూర్చేస్తున్న ఆయుధాలు ఇతర సైనిక సామగ్రికి గాను ఎట్టి రాజకీయ షరతులూ విధించబడడంలేదని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు అవరిల్ హారిమన్ నేడిక్కడ ప్రకటించాడు.

హారిమన్ నేడు విలేకరులగోష్ఠిలో పాల్గొన్నాడు. పలువురు స్వదేశీ విదేశీ విలేకరులు పాల్గొని ప్రశ్నలువేశారు. ఇండియా తన విదేశాంగ విధానాన్ని మార్చుకొనుటలోదానికి ప్రోత్సాహ్యత కలిగిస్తుందనీ, అమెరికా ఆయుధసమకూర్పులు వలన ఇండియానికి విదేశాంగ వైఖరిలో మార్పుతో అమెరికా లోరడం లేదనీ హారిమన్ పలు ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

ఇండియాకు ఆయుధ సహాయము జరపాలన్న నిర్ణయాన్ని అమెరికాతీసుకోడం విజ్ఞతతో కూడినదేనని హారిమన్ పేర్కొన్నారు. ఇండియాకు ఆయుధ సహాయం ఇవ్వడముద్వారా ఇండియానే కాక, పాకిస్తాన్‌ను వారికి అమెరికాను కూడా రక్షించడం జరుగుతున్నదని హారిమన్ తెలిపారు.

అమెరికా యీవాడు కానిస్తున్న సహాయం స్వేచ్ఛా ప్రపంచ భద్రతకు సహాయమన్న మాట. ఉద్భవిస్తూంటే పాకిస్తాన్ పరిశీలించకుండా విచారము వ్యక్తపరచడంతన్న ఇంకేమీలేయడానికి హారిమన్ స్పష్టం చేశారు.

హారిమన్ కావల్సిందల్లా జయజయదేవు తున్నాడు. నేటి ఉదయం ఆయన పత్రికా ప్రతినిధులతో తుదిసారి సమావేశమై చప్పట్లు అరిపాడు. అంతకు పూర్వం ఆయన పార్లమెంటు సభ్యులను గూడా కలిశాడు

నరిహద్దుల రక్షణకు విదేశాల సహాయం

త్వరితంగా స్వీకరించాలని భారతప్రభుత్వానికి శ్రీ తెన్నేటి విజ్ఞప్తి

హైద్రాబాద్, నవం 28

విశాఖపట్నం కె.టి ఆవరణలో ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఎం.ఎల్.ఏకు కార్మికుల ఆవేదన సంతృప్తికరంగా జరిగినట్లు ఇక్కడికిఅందినవార్తల్లో తెలుస్తున్నది. శ్రీ తెన్నేటి అస్వస్థతకుంటి యాత్రకు బయలుదేరినట్లు వార్తలో తెలుపబడినది.

రైతాయుద్ధం విరమించినట్లు చేసిన ప్రకటనను దేశరక్షణకొరకు స్వాగతించినట్లు శ్రీ తెన్నేటి విశ్వనాథం పేర్కొన్నారు. భారత భూభాగంనుంచి చైనా తుత్రాక్రమణదారులను తొలగించుటకై మన దేశ పరిహద్దులలో తగినంత బలగం కూర్చుటకు యీ సమయంలో ప్రపంచదేశాలు చేస్తామన్న సహాయాన్ని వెంటనే స్వీకరించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారాయన.

కలకత్తామీదుగా లక్ష్మీమీనన్ రంగూన్ పయనం

కలకత్తా, నవం 28

భారతప్రభుత్వ విదేశాంగ వ్యవహారాలశాఖ సహాయ మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్

కోడిని వేలంవేస్తే రు. 1335లు పలికింది!

అక్కడివుల నుండి రక్షణనిధి

వసూళ్ల విశేషాలు

కాకినాడ, నవం 28

మినికాయ్ దీవుల్లోని ఒకముదునలి స్త్రీ రక్షణనిధి నిమిత్తము యిచ్చిన ఒకకోడిని వేలముచేయగా రు. 1335 లకు అమ్ముడు పోయింది.

అక్కడివులనుండి భారత రక్షణనిధికయి యిప్పటికి 36 వేల రూపాయల నగదు, 96 బంగారుకమ్మలు, వన్నెండు గ్రాముల బంగారము లభించింది. మినికాయ్ దీవినుండి లభించిన వేరు 4910 నగదు, 12 గ్రాములబంగారం ఉన్నాయి.

కల్పెని దీవినుండి ఒకస్త్రీ 28 బంగారు కమ్మలు సమర్పించింది. బంగారం విరాళమిచ్చిన దీవుల్లో యీదీవి అగ్రస్థానం పొందింది.

4 వ సంయుక్త వారం

విజయ్ ప్రొడక్షన్స్

మదన కామ రాజు కథ

(తెలుగు)

దా: కాకారావు, రాజశ్రీ, మీనాకుమారి.

అశోక్- హైదరాబాద్

ఆటలు: 2.45, 6.30, 9.30.

మనోహర్- నిజాంబాద్

ఆటలు: 6.30, 9.30.

శ్రీరామ్- వరంగల్

—హుర్రా పిక్చర్స్ విడుదల.

5 వ సంయుక్త వారం

కాంతమ్మ ప్రొడక్షన్స్:

రక్త సంబంధం

కమల్- హైదరాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30.

ప్యారడైజ్- నిజాంబాద్

ఆటలు: 6.00, 9.30

—తప్పిందీ యారితీ.

నేటి రాత్రి

విజయవారి:

దేవదాస్

(క్రొత్తబాణి) (తెలుగు)

దా: నాగేశ్వరరావు పవిత్ర, కె. వి. ఆర్. నాగేశ్వరరావు అతిథ, పేషేజ.

సాగర్- హైదరాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30.

—ఉదయ శ్రీ విడుదల.

5 వ సంయుక్త వారం

కాల్పనికమైన సంగీతము, ఆకర్షణీయ నృత్యములుగల వినోద చిత్రం

అలంకార్ చిత్రా వారి:

ఏకైక వీరుడు (తెలుగు)

కైరెక్షన్: నటేశన్ సంగీతం: కోదండపాణి.

దా: అంజలీదేవి, పద్మిని, ఎమ్. జి. రామ్‌చంద్రన్.

కీగల్ (కైరతాబాద్) రాహత్ (ముషీరాబాద్)

ఆటలు:- 6.30, 9.30.

—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

నేడే చూడండి నేడే చూడండి

విక్రమ్ ప్రొడక్షన్స్:

ఆశాజీవులు

దా: రమణమూర్తి, రేలంగి, రమణారెడ్డి, రాజశ్రీ, గిరిజ.

దర్శకత్వం: బి. ఎస్. రంగా సంగీతం: విశ్వనాథం & రామమూర్తి

దీపక్- హైదరాబాద్ రాజేశ్వర్- నిజాంబాద్

ఆటలు: 6.00, 9.30. ఆటలు: 6.00, 9.30

మరియు శ్రీనివాస్- వరంగల్.

—నవయుగ.

ఆకాశవాణి

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

నవంబర్ 30 శుక్రవారం

ఉ: 6.30 సుప్రభాత్, 6.35 భక్తి రంజని, 6.55 కార్యక్రమ వివరణ, 7.00 తెలుగు వార్తలు, 7.15 గాంధీమార్గము, 7.30 హిందూస్థానీ సంగీత శిక్షణ, నాగ్ అహీర్ భయిరవి, 7.45 హిందీ. భీమశంకర రావు: సుబద్ధసంగీత్, 8.00 ఆం. వా, 8.15 హిం. వా, 8.30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 9.00 ప్రసార సమాప్తి.

మ: 11.40 మాధ్యమిక పాఠశాలలకు. 12.10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12.30 కార్మికులకార్యక్రమము, 1.00 స్త్రీసంసార్ (హిందీ). 1.30 ఉత్తమరావుపాటిల్: భయాల్, 1.50 తెలుగు వార్తలు, 2.00 హైదరాబాద్ బి పరి, 3.10 ఉ. వా, 2.30 హైదరాబాద్ బి పరి, 2.50 ప్రసారసమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 మరాటీ ప్రోకలకు, 7.00 తెలుగు, 7.15 గాంధీ వర్త, 7.30 కర్ణాటక సంగీత కచేరీ, 8.55 పార్లమెంటులో నేడు, 9.00 ఆం. వా, 9.15 ఉ. వా, 9.50 ఆర్, ముజీ: అహ్మద్ రఫీక్, కె.ఎం. దేశీ, 9.45 నాటిక (ఉర్దూ). 10.15 శాస్త్రీయ సంగీతం, 10.30 వాతావరణమాచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ: 6.30 హైదరాబాద్ ఎ పరి, 6.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసైకిళ్లు)

8.00 హైదరాబాదు ఎ పరి, 9.00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ: 11.40 హైదరాబాద్ ఎ పరి, 12.10 షేక్ హాప్సేక్: కారిశెట్, 12.30 హైదరాబాదు ఎ పరి, 1.00 ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం. 2.00 వాతావరణ మాచన, ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యము, 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా: 6.00 హైదరాబాదు ఎ పరి, 6.15 గ్రామస్థుల కార్యక్రమము, 7.00 తెలుగు. 7.15 గ్రామస్థుల కార్యక్రమము. 7.30 హైదరాబాద్ ఎ పరి, 9.00 ఆం. వా. 9.15 విభిన్నరకాల వాద్య చిత్రం, 9.30 కవ్వాలుల్కం నాటిక, 11.00 వాతావరణ మాచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ: 6.30 సుప్రభాతం, 6.35 భక్తి రంజని, 6.55 ప్రసార తరంగిణి, 7.00 తెలుగు, 7.15 గాంధిమార్గము, 7.30 అరవిరాల సత్యనారాయణ మూర్తి: పద్మొలిక్, 8.00 ఆం. వా, 8.15 హిం. వా, 8.30 హైదరాబాద్ పరి, 9.00 ప్రసార సమాప్తి.

మ: 11.30 రాష్ట్రగానము 11.40 మాధ్యమిక పాఠశాలలకు, ప్రయాణ సాధనాలు: పి టి పై న ప్రసంగము, పి. రాధాకృష్ణమూర్తి, హిందీ పాఠం, యు వి. కృష్ణరావు. ఈ వారపు కథ: 12.10 లలిత సంగీతం, 12.30 కార్మికుల కార్యక్రమం- వినోదాలవిరయ్య ఫిల్మ్ సంగీతం. కబుర్లు. 1.00 రుక్మిణి పొందరరావు, 1.30 అరవిరాలసత్యనారాయణమూర్తి పద్మొలిక్ 1.50. తెలుగు, 2.00 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 మరాటీ ప్రోకలకు, 7.00 తెలుగు, 7.15 గాంధీ వర్త, 7.30 కర్ణాటక సంగీత కచేరీ, 8.55 పార్లమెంటులో నేడు, 9.00 ఆం. వా, 9.15 ఉ. వా, 9.50 ఆర్, ముజీ: అహ్మద్ రఫీక్, కె.ఎం. దేశీ, 9.45 నాటిక (ఉర్దూ). 10.15 శాస్త్రీయ సంగీతం, 10.30 వాతావరణమాచన, ప్రసారసమాప్తి.

చైనా ప్రధాని నుండి నాసర్‌కు ప్రత్యేక లేఖ

నీవిన్, ప్రిన్స్‌సరోదంనిపహనాకల నుండి కూడా సందేశాలు

కైరో, నవం 28

వియత్నాం ప్రధాన మంత్రిజి డి నెంబరు మొదటి వారంలో కొలంబోలో ఏర్పాటు చేసిన ఆరు ఆఫ్రోఏషియా రాజ్యాల సమావేశం దృష్ట్యా చైనా ప్రధాని చౌఎన్‌లై అధ్యక్షులు నాసర్‌కు ప్రత్యేకంగా ఒక లేఖ వ్రాసినట్లు ఇక్కడ అధికారికంగా తెలిసింది.

మూడు వేలుగా కైరోలో లేని చైనా రాయబారి చెన్ యాకాంగ్ నిన్న విమానంలో కైరోకు తిరిగి వచ్చి నాసర్‌కు చైనా ప్రధానిలేఖను అందజేశాడట.

బర్మా ప్రధాని ఆఫ్రో ఏషియా కూడా బర్మా విప్లవ ప్రభుత్వాధిపతి జనరల్ నీవిన్ నుండి ఒక సందేశాన్ని నాసర్‌కు అందజేశాడని కూడా తెలిసింది.

కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదంసిహనౌక కూడా ఒక సందేశాన్ని మొన్న నాసర్‌కు అందజేశారు.

రేడియం ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది నిర్ణయం

యుద్ధం ముగిసే వరకు ప్రతివేలా 2 రోజులజీతం రక్షణ నిధికి విరాళం

హైదరాబాద్, నవం 28

రేడియం ఇన్‌స్టిట్యూట్ కాన్సర్ ఆస్పత్రి మానవరం పెంటెంటు డా: హెచ్. వయ్యద్ అలీ దేశంలో పర్వుడ్ అత్యయిక పరిస్థితులను వివరించి దేశ భక్తి తత్పరులై కర్తవ్యాన్ని నిర్వహించవలసిందని సిబ్బంది సభ్యులకు విజ్ఞప్తి చేశారు. నిజాయితీతో సమర్థతతో ఉద్యోగ విధులను నిర్వహిస్తామని మాతృదేశ గౌరవ ప్రపత్తులను పరిరక్షించుటకై కృషిచేస్తామని సిబ్బంది సభ్యులు ప్రతిజ్ఞ చేశారు

వైద్యాధికారి డా: యం. అబ్దుల్ ఖురేషీ 8 బంగారు కొత్తాములను రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు. నర్సింగ్ మానవరం పెంటెంటు శ్రీమతి బి.డి. ఎలెంజర్ 10 గ్రాముల బంగారం, టెలిఫోన్ ఆపరేటు శ్రీ ఎ. వెంకటస్వామి రూ. 75లు విలువచేయు ఒక బంగారు పుంగరం రక్షణ నిధికి విరాళముగా సమర్పిస్తూ ప్రతివేలా 8 రోజుల జీతం నిధికి విరాళమిస్తామని వాగ్దానం చేశారు. యుద్ధము ముగిసే వరకు ఒక రోజు జీతం నిధికియివ్వడానికి సిబ్బంది సభ్యులు నిశ్చయించారు.

శ్రీ హమీద్‌ఖాన్ (ఫ్యూన్) ఒక రోజు జీతంతోపాటు మరో 2 రూపాయలను రక్షణ నిధికి విరాళముగా యిచ్చారు రేడియం ఇన్‌స్టిట్యూటు కాన్సర్ ఆస్పత్రి సిబ్బంది సభ్యులకు ప్రథమ చికిత్సలో తర్ఫీదు యివ్వడానికయి శిక్షణ తరగతులు నిర్వహించుటకు అనవసరపు ఖర్చులు తగ్గించుటకు ఎమెర్జెన్సీ వార్డు యేర్పాటుకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోబడ్డాయి అవాంతర పరిస్థితులలో స్వచ్ఛందసేవ చేయుటకు సంసిద్ధులై వుండాలని మెడికల్ ఆఫీసర్లకు సిబ్బంది సభ్యులకు సభలో విజ్ఞప్తి చేయబడినది.

భారత్‌కు పశ్చిమ జర్మనీ బహూకృతులు

న్యూఢిల్లీ, నవం 28

పశ్చిమ జర్మనీ ప్రభుత్వము మన జవాన్లకుగాను భారత దేశానికి రు.50 లక్షలకు పై చిలుకు విలువచేసే చలికాలపు దుస్తులు, బహూకరించింది. ఇవి ఒక దివిజమక్కుపైగా సరిపోతాయి. ఇందులో 10,000 సైనిక దుస్తులు, పదివేల జతలబూట్లు పదివేలజతల మేజోళ్లు లోపల ధరించే పదివేల ఉన్ని దుస్తులు, పదివేల ఉన్నిస్వెటర్లు, సైనికులు నిద్రపోవడానికి ఉపయోగించే పదివేల సంచులు, 20 వేల ఉన్ని దుప్పట్లు, రేషులకు తొడుక్కునే పదివేలగ్లోవులు కూడా ఉన్నాయి.

తె-వా, 2.00 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి, గ్రామలక్ష్మి స్త్రీలకు గురువాడకు తోహోల్లు, క్లాక్ మహిళా మండలి వార్తలు, రంగులరాట్నం పిల్లల కార్యక్రమము పూర్ణమ్మకథ: బాలసంఘ వార్తలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7.00 తెలుగు, 7.15 గ్రామస్థుల కార్యక్రమము, ఆధ్యాత్మికగేయము, గాంధీ సుభాషితాలు, జీవనంగలవిన్నపాలు, 7.30 పరిశీలన కచేరీ, 8.55 పార్లమెంటులో నేడు 9.00 ఆం. వా, 9.15 వాద్య సంగీతం. 9.30 కవ్వాలుల్కం నాటిక కథ: శ్రీశ్రీ గురజాడ అప్పారావు నిర్వహణ: బందా కనకలింగేశ్వర రావు, 11.00 వాతావరణ మాచన, ప్రసార సమాప్తి.

పాక్ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు

అయూబ్‌ఖాన్ సోదరుని ఎన్నిక

రావల్పిండి, నవం 28

పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలోని ప్రతిపక్ష ప్రజాస్వామ్యవర్గానికి నాయకుడుగా అయూబ్ ఖాన్ సోదరుడు సర్దార్ బహదూర్ ఖాన్ యెన్నికైనాడు. యీ ప్రతిపక్షంలో 60 మంది సభ్యులున్నారు.

ఈ మిశ్రమ ప్రతిపక్షంలో 89 మంది గల పాక్ పీపుల్స్ గ్రూపు, 21 మంది గల ముస్లిం లీగ్ ఉన్నాయి.

ఈ ప్రతిపక్షపు ఉపనాయకులుగా మసీ ఉర్ రహమాన్ (తూర్పు పాకిస్థాన్), యూసుఫ్ ఖటక్ (ప్రాంతీయ రాష్ట్రం) లు ఎన్నికయ్యారు.

వివిధ ఇస్లామిక్ వర్గాలకు చెందిన 11 మంది సభ్యులు ఇస్లామిక్ డెమోక్రాటిక్ ఫ్రంటుగా ఏర్పడినారు, ఇది కూడా ప్రతిపక్షమే.

ప్రభుత్వానుకూల ముస్లింలీగు (కన్వెన్షన్) అసెంబ్లీ పార్టీ విదేశాంగ శాఖమంత్రి మహ్మదలీని నాయకుడుగా ఎన్నుకున్నది. ఈ పక్షానికి 54 మంది సభ్యులున్నారట.

మొత్తం పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 156.

నెదర్లాండ్స్ మాజీ రాణి మృతి

దిహేగ్, నవం 28

నెదర్లాండ్స్ మాజీ రాణి విల్హెల్మినా తన 82 వ ఏట శనిపోయినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఎపెల్‌డూర్న్ నద్దగల తన ప్రాసాదంలో విల్హెల్మినా నిద్రిస్తూనే ప్రశాంతంగా అర్ధరాత్రి మరణించింది.

తనకుమార్తె జూలియానా రాణి కాకముందైనై యీమె 50 సంవత్సరాల పరిపాలన అనంతరం 1948 లో రాజ్యపరిత్యాగం చేసింది. ఇరోపాలో విన్న వయస్సులోనే రాణిఅయినవ్యక్తి విల్హెల్మినా, ముపలిరాణివిక్టోరియా రాణి.

విల్హెల్మినా రాణి ప్రపంచములో కెల్ల ధనికురాండ్రిలో పొగడ్త. ఆమె చివరికాలాన్ని దాన ధర్మాలకు, మత విషయక కార్యాలకు వినియోగించింది

హిందూస్థాన్ మోటార్సుకు కోటి 58 లక్షల డాలర్ల ఋణం

భారతపారిశ్రామికవేత్త బిర్లా వెల్లడి

వాషింగ్టన్, నవం 28

లారీల నిర్మాణానికై హిందూస్థాన్ మోటార్స్ లిమిటెడ్ సంస్థకు అమెరికానుండి 158 లక్షల డాలర్ల ఋణం లభిస్తున్నది.

ఈవిషయాన్ని నేడుభారతపారిశ్రామికవేత్త శ్రీ బి.ఎం.బిర్లా వెల్లడించారు ఆయన పర్యటనం అమెరికా పర్యటనలో ఉన్నారు. వేదాయక అమెరికా స్టేటుసెక్రటరీ డీన్‌రస్క్‌ను కలిసిగంటపేపు చర్చించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తాను ఋణాల విషయమై ప్రపంచబ్యాంకు అధికారులతో కూడా చర్చించానన్నారు.

పైవాతో సరిహద్దు యుద్ధం కొన్ని నెలల్లు సాగవచ్చునని యిందువలన కొన్ని పరిశ్రమల అభివృద్ధిని నిలిపివేసి మరికొన్ని పరిశ్రమలను విస్తరించాల్సి రావచ్చునని శ్రీ బిర్లా పేర్కొన్నారు.

ఇండియాకు స్వీడెన్ ఆయుధాలు

స్టాక్‌హోం, నవం 28

భారతదేశానికి ఆయుధాల సరఫరా కొనసాగించవలసివచ్చినందుగాబోఫర్స్ ఫ్యాక్టరీకి తాము ఆదేశించామనిస్వీడిష్ ప్రధాని టాగెఎర్లాండర్ నేడు ప్రకటించారు. ఈ ఫ్యాక్టరీ అధికముగా విమాన విధ్వంసక తుపాకులను యిండియాకు సరఫరా చేస్తున్నది. బోఫర్స్ ఫ్యాక్టరీతో 1958లోనే ఈ రకంతుపాకుల భారత దేశంలో ఉత్పత్తి చేసుకోడానికి ఒక ఒప్పందం జరిగింది.

అరబ్ నాయకులకు కెన్నడి సందేశం

వాషింగ్టన్, నవం 28

యెమెన్ సమస్య పరిష్కారానికి అమెరికా తన సహకారాన్ని కృషిని అందజేయగలదని నల్గురు అరబ్ నాయకులకు అమెరికా అధ్యక్షుడు కెన్నడి సందేశాలు పంపాడని వైట్‌హౌస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

కొన్ని ప్రత్యేక వస్తువులు

టిబెటుకు యెగుమతి చేయుటపై నేపాల్ ప్రభుత్వ నిషేధం

ఖాట్మండు, నవం 28

యుద్ధ సమయంలో వినియోగపడు వస్తువులన్నిటినీ భారత దేశమునుండి దిగుమతి చేసుకొనుటకొన్ని ప్రత్యేక అవసర సరకులను, వినియోగ వస్తువులను తిరిగి యెగుమతి చేయుటపై నేపాల్ నిషేధం ప్రకటించింది ఇది నవంబర్ 14 నుండి అమల్లోకి వస్తుంది.

నిషేధ ఉత్తర్వులో టిబెటుకు ఎగుమతి చేయకూడదని ప్రత్యేకముగా పేర్కొనకపోయినా భారతదేశము జాబితాలోచేర్చబడ్డాయి. యీ నిషేధం ఉత్తర్వులో టిబెటుకు ఎగుమతి చేయుటను నిషేధించుటకే యిది వుద్దేశించబడింది.

పెక్కు వస్తువులు ముఖ్యంగా బిరోసిన్‌తోసహా పెట్రోలియం ఉత్పత్తులు, రబ్బర్ టైర్లు, బ్యాటరీ సెల్సు, కొన్ని లోహపు వస్తువులు టిబెటుకు యెగుమతి అగుచున్నవేవి. చైనాతోవాణిజ్య ఒడంబడికను పునరుద్ధరించుకొనుటకు భారతదేశం నిరాకరించినందుకు యీ విధంగా జరుగుచుండేది. టిబెటులో మంచి ధరలు కూడ వచ్చేవి.

అత్యవసర ఔషధాల ధరల జాబితా

ప్రతిమందుల షాపులో ఉంచాలని నిర్ణయం

హైదరాబాదు, నవం 28

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ నగరశాఖ, హైదరాబాద్ మందుల వ్యాపారులసంఘ ప్రతినిధులు గత శుక్రవారం ఇరువు సమావేశమయి అత్యవసర ఔషధాలధరలు పెరుగ నియకుండా తీసుకోవాల్సిన చర్యలను గూర్చి, సరళరాము గూర్చి పరిశీలన జరిపారు.

అత్యయిక పరిస్థితిఉన్నంత వరకు ప్రతి మందుల దుకాణములో ముఖ్యమైన మందుల ధరల జాబితాను ప్రదర్శించాలని. అట్టి జాబితాను వ్యాపారుల సంఘమే తయారు చేయాలని నిర్ణయమైంది. అత్యవసర మందులేవో ఐ.యం.ఎ. తెలియ జేస్తుందట.

పసిపిల్లలకు పనికొచ్చేవి పాలడబ్బాలను సరసమయిన ధరలకు ప్రత్యేకపోట్లు లభించేట్లు యేర్పాటు చేయాలని, అట్టి స్థలాలను స్థానిక పత్రికల్లో ప్రకటించి ప్రజలకు తెలుపాలని గూడ నిర్ణయమైంది.

రణరంగానికి వెళ్ళడానికైనా సిద్ధమే

శ్రీ కె. వి. ముఖ్యాలరావు (ఎం. పి.) నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 28

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి భారత ప్రతినిధివర్గ సభ్యుడుగా న్యూయార్క్ వెళ్ళి తిరిగివచ్చిన సందర్భములో శ్రీ కె. వి. ముఖ్యాలరావు [ఎం. పి.] కి బొల్లారం సమీపములో 25 న సన్మాన సమావేశము జరిగింది. ఈ సమావేశం యాకూపాలలో ప్రముఖ కార్యకర్త శ్రీ మనోహర్ ఏర్పాటు చేశారు. సమావేశానికి శ్రీ మాంగీలాల్ మధుకర్ అధ్యక్షతవహించారు. సభలో శ్రీ ఎన్. వి. జగన్నాథము [శాసన మండలి మాజీ సభ్యుడు] శ్రీ ఇంద్రపాల్ సింగ్, శ్రీ టి. శివయ్య శ్రీ ముఖ్యాల్ రావును అభినందిస్తూ మాట్లాడారు.

హార్లమెంటుకు తొలిసారిగా యెన్నికయి యింతటి ఉన్నతస్థానానికిపురోగమించుట శ్రీ ముఖ్యాలరావులోని అభ్యుదయ శాంతుకు ఉదాహరణమని పశ్చిమ నాయకుల దృష్టిని అచిరకాలములోనే ఆకర్షించి కార్యరంగాన్ని విస్తృత మొనర్చుకొన్నారనీ వక్తలు తెలిపారు.

తత్కాల శ్రీ ముఖ్యాలరావు ఉపన్యసిస్తూఐక్యరాజ్యసమితిలోతాను పాల్గొనిన సందర్భాలను విదేశ పర్యటనలో తాను గడించిన అనుభవాలను ప్రస్తావించారు. అమెరికా ప్రజలు మనయెడల కనుబరుస్తున్న మిత్రత్వం అంశాలను వివరీకరించారు. పైవారుండగులు మనసరిహద్దులో పాగిస్తున్నదు గా క్రమణను విరమించితారను క్రమలోపడగూడదని హెచ్చరించారు. దేశం దేశంలో గల ప్రతి పౌరుడు దేశ రక్షణ కార్యక్రమంలో భాగస్వామియై మనసరిహద్దులో పైనియలను యెదుర్కొంటున్న వీరసైనికులపురోగమనమునకు ఆత్మసమర్పణ జేసి వారి దీక్షకు వజ్ర కవచమగుటకు తమ దృఢ సంకల్పాన్ని ప్రదర్శించాలని విజ్ఞప్తి జేశారు. అంతకుముందు తాము పైనికశిక్షణ పొందినవాడవనీఅవసరమైతే తన హార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేసి రణరంగములోకి వెళ్ళుటకు సంసిద్ధుడనుగానున్నానని ఈనిర్ణయాన్ని పశ్చిమ నాయకులకు తెలియజేసినవానని శ్రీ ముఖ్యాలరావు తెలిపారు.

మెదక్ మున్సిపాల్టీపై కేసు

హెచ్చుపన్నులు వసూలు చేయకుండా హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వు

హైదరాబాద్, నవం 28

మెదక్ మున్సిపాల్టీపై పెట్టబడిన రిట్ దరఖాస్తును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చందశేఖరశాస్త్రి నేడు ఆమోదించారు. ప్రజలమండి పన్నులు వసూలుచేసే అధికారంకూడా మున్సిపాల్టీ వినియోగించరాదని ఆయన తాత్కాలికంగా ఉత్తర్వు చేశారు.

మెదక్ పౌరసంక్షేమ కమిటీ తరపున శ్రీ జి. వెంకయ్య గుప్త మెదక్ మునిసిపాల్టీ ఇటీవల పెంచిన పన్నులు అక్రమమయిన నిర్ణయాలాధారంగా పెంచబడ్డాయని పేర్కొంటూ కేసు తెచ్చారు.

శ్రమదానంద్వారా రక్షణ నిధికి విరాళం

కొత్తగూడెంసమితి సిబ్బంది దీక్ష

హైదరాబాద్, నవంబర్ 28

శ్రమదానం ద్వారా ఆర్జించిన మొత్తాన్ని రక్షణ నిధికి విరాళ మివ్వడానికి కొత్తగూడెంపంచాయతీసమితి సిబ్బంది సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు. వారు యీనెల 21 వతేదీన పాల్వంచ గ్రామానికి వెళ్ళి అక్కడ ఒక పొలంలో పరిశోధనలు కోసి దానియజమాని శ్రీ పోతు రాజయ్యవల్ల ఒక అస్తి ధాన్యాన్ని కూలిగాస్వీకరించారు. కూలిగా లభించిన యీఅస్తి ధాన్యం వేలం వేయగా 216 రూపాయలు వచ్చాయి. దానిని వేలములో కొనుక్కొన్న వ్యక్తి వాపస్ చేయగా మరల వేలం వేయబడింది రెండవ పారి జరిగిన వేలంలో యీ అస్తి రూ: 58 లకు అమ్ముడు పోయింది. ఈ విధంగా సేకరించబడ్డ రూ: 274 లు మొత్తం రక్షణ నిధికి సమర్పించబడ్డాయి.

బొంబాయిలో కోటిన్నరదాకా వసూళ్లు

బొంబాయి, నవం 28

బొంబాయి పచివాలయానికి నిన్న సాయంత్రంవరకూ చేరిన రక్షణ నిధి వసూళ్ళు మొత్తం రు. 18223245 లు అయ్యాయని ఒక ప్రకటన వెల్వడింది. బొంబాయి అర్బిషన్ వెలేరియన్ కార్డివల్ గ్రామియన్స్ 15 వేలు రక్షణ నిధికి విరాళంగా అందజేశారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

మహారాష్ట్ర గవర్నరుగా ప్రమాణస్వీకారం

బొంబాయి, నవంబర్ 27

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ మహారాష్ట్ర గవర్నర్‌గా నేటి సాయంత్రం రాజభవన్‌లో ప్రమాణస్వీకారం జరిపింది.

చైనా నిర్బంధించిన భారత సైనికులు

రెడ్‌క్రాస్ సంస్థ లేఖకు చైనాఇంకా జవాబివ్వలేదట

న్యూఢిల్లీ, నవం 28

చైనా సైనికులు యుద్ధఖైదీలుగా పట్టుకున్న భారత సైనికులకు యెటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నదీ వారి పట్ల ఎలా ప్రవర్తిస్తున్నదీ తెలుసుకొని తగు సౌకర్యాలు కల్పించేట్లు చేయడానికి భారత ప్రభుత్వం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ సహాయాన్ని అర్థించిందని నేడు లోకసభలోరక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

ఈ విషయమై అంతర్జాతీయరెడ్‌క్రాస్ సంస్థ చైనా ప్రభుత్వానికి వ్రాసింది గాని ఇంకాజవాబురాలేదు. జవాబు వచ్చిన తర్వాత రెడ్‌క్రాస్ ప్రతినిధివర్గం పెకింగ్‌కువస్తుంది.

నవంబరు 16 వ భారతరాయబార కార్యాలయానికి చైనా ప్రభుత్వము తెలియజేసిన వివరాలప్రకారము 927 మంది భారత సైనికులు యుద్ధఖైదీలుగా పట్టుబడినట్లు తెలుస్తున్నది.

చైనా పత్రికా సమ్మేళనం ఒప్పందాన్ని 1957 చైనా ఉల్లంఘించింది. కాగా యుద్ధఖైదీలపట్ల చూపవలసిన ప్రవర్తనను గురించిన అంతర్జాతీయ నిబంధనలు చైనాకూడా పాటించాల్సి ఉంది.

మరో ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ చ్యవన్ భారత ప్రభుత్వం యుద్ధఖైదీలుగా చైనావారిచేతనిపట్టుకోబడ్డారు. చైనాకు పట్టుబడిన మన సైనికుల్లో గాయపడినవారెందరో కామ ఇప్పుడే పెకింగ్ నుండి సమాచారం అందకుండా చెప్పజాలమన్నారు.

అంతర్జాతీయ తటస్థ ప్రచారము యుద్ధం ప్రకటింపబడలేదుకనుక పట్టుబడిన మన సైనికుల విడుదల సంగతి కూడా ఆలోచించబడుతున్నదా అన్న ప్రశ్నకు రక్షణ మంత్రి లేదని జవాబిచ్చారు. చైనా పట్టుకొన్న మన సైనికుల్ని గురించిన సమాచారమేదీ తిరిగి వచ్చిన మన సైనికుల నుండి కూడా లభించలేదని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ ఉపసంఘానికి వచ్చిన విరాళాలు

హైదరాబాదు, నవం 28

ఆంధ్రప్రదేశ్ పౌరరక్షణకమిటీసంక్షేమ ఉపసంఘానికియింతవరకుదిగువ విరాళాలు అందాయి.

శ్రీయుతులు యం. సుదర్శన రావు బ్యాటరీ రేడియోను, డా: బి. యల్. సంఘి బ్యాటరీ రేడియోను ఏ. యస్. కృష్ణ (గుంటూరు) ట్రాన్సిస్టర్ రేడియోను పి. యస్. టి. పాయి 2.00 విగరెట్లను, స్లా 2000 విగరెట్లను, కె. సుబ్బారావు 8 క్లాంకెట్లను శ్రీమతి చమన్ లాల్ ఒక పొండు ఉలెన్‌ను, శ్రీమతి ఉమాపతి రావు ఒక ఉలెన్ జర్సీని విరాళంగా యిచ్చారు.

హైదరాబాద్‌లో న్యూ బజార్ హాల్ నుండి 10 గజాల లాంగ్‌క్లాత్, కడపజిల్లా అనంతరాజపేట ప్రాంతీయ ఫలపరిశోధన కేంద్రంనుండి 280 పండ్లడబ్బాలు, నిరిపిల్లజిల్లా రక్షణ కమిటీనుండి 5 క్లాంకెట్లు, హైదరాబాదులోని బాలికల వృత్తిశిక్షణ కేంద్రమునుండి 4 స్వెటర్లుగూడా లభించాయి.

డిసెంబరు రెండో వారంలో రిభ్యే ఢిల్లీ ప్రయాణం

న్యూయార్క్, నవం 28

కాంగోలోని ఐక్యరాజ్యసమితి సేవల వ్యవహారాల సైనిక సలహాదారుగా పనిచేస్తున్న భారత సైనికాధికారి బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిభ్యే డిసెంబరు 2 వ తారీఖులో ఢిల్లీకి వెళ్తున్నట్లు తెలుస్తున్నది.

కాంగోలోఉన్న భారతదళాల విషయము ఆయన తన ప్రభుత్వంతో చర్చించుతారు.

ఢిల్లీకి బయలుదేరేముందు బ్రిగేడియర్ రిభ్యే కిటోస్సాండ్రిలో వెళ్లి అక్కడి సమితి అధికారులతో చర్చిస్తారుకూడా.

ఫ్రెంచి ప్రధానిగా పాంపిడో

పారిస్, నవం 28

ఫ్రెంచి అధ్యక్షుడు డాగాల్ నిన్న జార్జ్ పాంపిడోను తిరిగిప్రధానిగా నియమించాడు.

భారత ప్రభుత్వ బహుమతి బాండ్ల డ్రా

బహుమతుల 10వ డ్రా హైదరాబాద్‌లో 1-12-1962 శనివారం ఉ: 10-0 గంటలకు దిగువ ప్రకారము జరుపబడును.

హాల్ పేరు	కొనుగోలుచేసిన వచ్చినవి	
ఉస్మానియా బాల్కీహాల్ (పబ్లిక్ గార్డెన్స్‌లోపల)	రు. 100/-విలువ "జ"	రు. 5/-విలువ "ఎ"

"డ్రా చూచుటకు అందరు రావచ్చును"

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వాణిజ్య పరిశ్రమల శాఖ

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు పబ్లిక్ వర్క్స్‌శాఖ రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్ద గాని ప్రసిద్ధిపొందిన ఫరములవద్దనుండిగాని సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు ఫారము	అర్నెస్టుమనీ	టెండర్ ఫారము ఖరీదు
1.	4. 'బి' టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ యెస్టేట్ నిజామాబాద్.	1,14,000/-	k-2	2,850/-	11-22
2.	4 "ఎ" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ యెస్టేట్ నిజామాబాద్.	92,000/-	k-2	2,300/-	10-20
3.	8. "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ యెస్టేట్ నిజామాబాద్.	1,22,500/-	k-2	3,075/-	11-22
	బ్లాక్-8				
4.	8. "డి" టైపు ఫ్యాక్టరీ భవనముల నిర్మాణము ఇండస్ట్రియల్ యెస్టేట్ నిజామాబాద్.	1,22,

పాలనేడు బజారు

మెదర్స్ కళ్ళ సూర్యనారాయణ, కమిషన్ ఏజంటు ఉస్మానియా మండీ నెం 4412
హైదరాబాద్, నవం 28
(క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు)

పాలకుర్తి బియ్యం	58-00 67-00
గుల్జారు	59-00 60-00
నెం. 19 వెంబర్లు	48-00 50-25
దొడ్డుబియ్యం	45-00 46-50
జవంగి	48-00 44-50
వావకరాలు	47-00 5[illegible]-50
అంగారుతీగెలు	54-00 55-00
గొట్టెబియ్యం	40-00 48-00
24 వెంబర్లు	88-00 85-00
ఎస్. టి. కె. బియ్యం	81-00 82-00
పాంబర్లు	82-00 89-00
వరంగల్ పాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	58-00 59-00
వచ్చుకొన్నలు	82-00 84-00
తప్పికొన్నలు	40-00 44-00
తెల్లకొన్నలు	5[illegible]-00 58-00
నమలు	174-00 176-00
కందులు పెద్దవి	50-00 59-00
కందులు చిన్నవి	46-00 50-00
మినుములు	55-00 80-00

భారత రెడ్‌క్రాస్ సొసైటికి విరాళాలు

న్యూఢిల్లీ, నవంబర్ 28
పశ్చిమ జర్మనీ అధ్యక్షునినుంచి నిన్న భారత రెడ్‌క్రాస్ సంఘానికి మెస్సి రెస్ బెంట్ లైట్ అంబులెన్సు మరియు పెద్దమొత్తంలో బ్లడ్ ప్లాస్మాలను బహూకరించింది. వీరు 40 కిలోకంటే స్ట్రెచర్లు నెత్తుకు ఎక్కించే సెట్లు గూడా విరాళముగా ఇచ్చారు.

నువ్వులు	48-00 49-00
పెసలు	44-00 46-50
ఉలవలు	88-00 84-00
నెల్లం	40-00 55-00
మిరపకాయలు	170-00 280-00
చింతపండు	75-00 110-00
పుల్లిగడ్డ	17-00 22-75
తెల్లగడ్డ	100-00 108-00
తెల్లమద్దులు	100-00 112-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	58-00 68-00
కుసుమలు	64-00 68-00
ఇజాతిపల్లు పెద్దవి	96-00 100-00
ఇజాతిపల్లు చిన్నవి	59-00 70-00
జీలకర్రలు	64-00 70-00
శనగ పప్పులు	48-00 58-00
పత్తిగింజలు	
కందిపప్పు పెద్దది	72-00 76-00
కందిపప్పు చిన్నది	66-00 72-00
పెసరపప్పు	60-00 68-00
మినుప పప్పు	80-00 95-00
పెసరపప్పు	62-00 65-00
పచ్చకుమారె 10కిలోలు	16-00 18-00
కల్పిపిండి	35-00 25-12

ఈ వ్రాయడము యీ రోజుఅయిన ధరలు వ్రాయించినాము గిట్టనవసరులు చందవచ్చును తెప్పించుకోవచ్చును.

వేలం అమ్మకం

సుల్తాన్ బజార్ సిమెంట్ రోడ్ పైన ఆర్యసమాజ్ గుడి ఎదుట గల 3 గుడిసెలు, కొంత భాగం స్వాధీనముతో 2-12-1962 ఆదివారం ఉ॥ 10-0 గం. వేలం చేయబడును.

వల్లా. లైటు, బైస్కిలు మున్నగు అన్ని సౌకర్యములుగల దానిని తుది వేలంలో అమ్మబడును.

"ఆంధ్రజనత" ఆక్షనీర్స్
సుల్తాన్ బజార్.

వెండి బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య
ఫోన్ నెంబర్ - 4890
హైదరాబాద్, నవం 28

బంగారము	94-50
ఆర్ టి	94 75
నవరత్న	78-00
వెండి కిలు. [1'0]	190-00
చిల్లర	2-00

నేడే అడ్వాన్సు బుకింగ్ ప్రారంభం

జాతీయ రక్షణనిధి సహాయార్థం

భారతీయ గాయకులు:
లతా మంగేష్కర్
&
ఆశా భోస్లే
ఉషా & మీనాలతో
సమర్పించుచున్న
పాటకచ్చేరి
హృదయనాథ్ మంగేష్కర్ వాద్యబృందంతో
9-12-1962 ఆదివారం సా॥ 6-0 గం॥
నిజాంకాలేజీ గ్రౌండ్స్‌లో (హైదరాబాద్) నందు జరుపబడును

టికెట్లు: రు. 25/- రు. 15/- రు. 10/-

లభించు ప్రదేశములు:
(1) శ్వాలిటీ, హైదరాబాద్ & సికింద్రాబాద్
(2) షాజ్‌మహాల్ హోటల్: అబిడ్ రోడ్, హైదరాబాద్
(3) ఎమ్. ఎ. మొహియుద్దీన్ & కంపెనీ, తిలక్ రోడ్, హైదరాబాద్
(4) షాజ్‌మహాల్ హోటల్: సికింద్రాబాద్
(5) మ్యా షాజ్‌మహాల్ హోటల్: సుల్తాన్ బజార్
(6) మెయిన్ ఆఫీసు:- యునైటెడ్ సేల్స్ & సర్వీసు, (హైదరాబాద్) కంపెనీ:
నిజాం సుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్, ఫతేమైదాన్ రోడ్.
ఫోన్ నెం: 88498.

రేపు మధ్యాహ్నం 12-15 కు విడుదల
ఫిలిమ్ సాగర్ సమర్పించు:
"ఢిల్లీ-కా-దాద"
దర్శకత్వం: ఆర్. ఎస్. జాన్
సంగీతం: ఎస్. దత్త
నాజ్ మేక్‌ముక్తార్, శేఖర్, సహీద్, నసీ, ముక్రి.
జమ్‌ఖుద్ మహల్ (సర్కిల్ టిప్స్) హైదరాబాద్
అజంతా సికింద్రాబాద్
30 నవంబర్ శుక్రవారం నుండి 6 డిసెంబర్ ఆదివారం వరకు
ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-30, 6-30, 9-30.
మరియు
లిబర్టీ నాందేడ్
విక్టర్ ప్యాలెస్ నిజామాబాద్
దీపక్ బాన్సూర్
—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్

Edited printed and published by N. Neothara Reddy at the Golkonda puablication Ltd at Golkonda printing press Hyderabad (A.P.)

బొగ్గుగనులవారినుండి జిప్పుటికి 38 లక్షల నిధి

న్యూఢిల్లీ, నవం 28
భారతదేశంలోని బొగ్గుగనుల యజమానులకు చెందిన భారత మైనింగ్ అసోసియేషన్ తరపున భారత రక్షణ నిధికి చెల్లించదగిన రు 18,89,274లను నిన్న సాయంత్రం కేంద్ర గనులశాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవీయ ప్రధాని నెహ్రూకు అందజేశారు.

శ్రీ మాలవీయ ఇటీవలనే కలకత్తాకు వెళ్ళినప్పుడు బొగ్గుగనుల పరిశ్రమకు చెందిన సంయుక్త కార్య వర్గసమావేశంలో పాల్గొన్నారు. బొగ్గుగనుల వారు రాష్ట్రప్రభుత్వాల ద్వారా యిదివరకే రూ 25 లక్షలు రక్షణనిధికి యిచ్చారు.

ఇప్పుడు శ్రీమాలవీయకు అందజేసిన నిధి విడిగా ఇవ్వబడింది. ఇంకా కొంత రక్షణనిధికి విరాళాలు సేకరిస్తామని బొగ్గుగనుల యజమానులు శ్రీ మాలవీయకు తెలిపారు.

అస్సాంకు వెళ్ళే వాలంటీర్ల పేర్లు

వెంటనే తెలుపవలసిందని జిల్లా కమిటీలకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుని సర్క్యులర్

హైదరాబాద్, నవం 28
రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అస్సాం ప్రత్యేక కాంగ్రెసు అధ్యక్షునికి యిటీవల వ్రాసినట్లే అస్సాం పైనికదళాలతో పోరాడుతూ వీరోచితముగా పోరాడినందుకు అస్సాం ప్రజలకు అస్సాం రాష్ట్ర కాంగ్రెసు హృదయపూర్వక అభినందనలు అందచేశారు. అస్సాం ప్రజా రక్షణవ్యవస్థల విషయములో మనుష్య వస్తువులను యిచ్చి అన్నివిధాల తోడ్పడగలమని శ్రీ బ్రహ్మయ్య అస్సాం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకి వాగ్దానం యిచ్చారు. ఆంధ్ర కాంగ్రెసు వాయకులు ఇట్టుపొక్కటానికి అస్సాంకు పంపుతున్నామని ఇట్టులోని సభ్యులు తమకు అప్పగించిన పనిని నిర్వహించగలరని శ్రీ బ్రహ్మయ్య తమ లేఖలో తెలియజేశారు.

అస్సాంవెళ్ళి అక్కడ వాలంటీర్లుగా పనిచేయుటకు యిచ్చిన పేర్లు కాంగ్రెసు కార్యకర్తల పేర్లు వెంటనే తెలుపవలసినదని రాష్ట్రములో అన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలు అధ్యక్షులకు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నిన్న సర్క్యులర్ పంపారు. అస్సాం వెళ్ళే యీ కార్యకర్తలకు తగినంత రక్షణ యివ్వబడుతుందన్న అంశాన్ని సర్క్యులర్‌లో ఆయన వివరించారు.

కైరోకు యుగోస్లావ్ విదేశాంగమంత్రి రాక

కైరో, నవం 29
యుగోస్లావ్ విదేశాంగమంత్రి పోపోవిక్ ప్రెసిడెంట్ నాసర్‌తోను ఇక్కడికి వచ్చిన భారత ప్రతినిధివర్గంతోను ఇండియా-చైనా సరిహద్దువివాదముపై సంప్రదించడానికి వచ్చారు.

మధిరలో మహిళల ఉద్యమం

మధిర, నవం 28
మధిరలోని ఉపాధ్యాయినులు, గ్రామ సేవికలు, పరితర మహిళలు కలిసి ఇంటింటికి, పోయి జాతీయ రక్షణ నిధికి నగలను, నగదును వసూలు చేయడానికి ఉద్యమించారు.

వీరు ఈ కృషిలో 14 నగలను, రు. 210 నగదును సేకరించగలిగారు.

మగవారు నగదు విరాళాలిస్తే, ఆడవారు నగలు విరాళంగా ఇవ్వడం జరిగింది

రక్షణనిధి వసూళ్ళు

హైదరాబాదు, నవం 28
రాష్ట్ర మాంసపు వ్యాపారుల సంఘం, రంగస్వరూప కసాయి దుకాణంనుంచి రూ. 3 వందలు రక్షణనిధికి విరాళం సేకరించింది. ఇదేవిధంగా ఎర్రగడ్డ అంబర్ పేటలకు చెందిన కసాయి దుకాణాలవద్ద నిధి సేకరణ చేస్తున్నది. కనీసం వెయ్యి రూపాయ చైనా సేకరించి రక్షణ నిధికి సమర్పించాలన్న దీక్షతో రాష్ట్ర మాంసపు వ్యాపారుల సంఘం కృషి చేస్తున్నది. జాతీయ రక్షణనిధికి ఉదారంగా విరాళాలిచ్చి తోడ్పడవలసిందని సంఘ కార్యదర్శి శ్రీ సయ్యద్ సిద్దికి (సంఘ) సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ నుంచి సైనికులకు ఉన్ని బ్లాంకెట్లు

హైదరాబాద్ పౌర రక్షణ కమిటికి చెందిన సంక్షేమ శాఖ ఉపసంఘం హైదరాబాద్ నగరం తరపున 2500 ఉన్ని బ్లాంకెట్లు దేశ ఉత్తర సరిహద్దులలో పోరాడుతున్న భారత సైనికులకు పంప నిశ్చయించింది.

నర్సాపూర్ సమితిలో నిధి సేకరణ

నర్సాపూర్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరావు బి. డి. వో సమితికి చెందిన కరితర విస్తరణ శాఖాధికారులతో కలిసి వడ్డెపల్లి ఎల్లమ్మగూడా, కొడకంచి పుట్టగూడా, పాదుల్లనగర్, గుండ్ల మచునూర్ గ్రామాలలో పర్యటించి రక్షణ నిధికి విరాళాలయిచ్చి తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ జగన్నాథరావు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని వడ్డెపల్లి గ్రామంలో 1574-87 న. పై. లు కొడకంచిలో రూ. 618-50 న. పై. లు. పాదుల్లనగర్‌లో రూ. 807 లు, గుండ్ల మచునూరు గ్రామంలో 91 రూపాయలు రక్షణనిధికి జమకట్టబడ్డాయి. వడ్డెపల్లి గ్రామానికి చెందిన శ్రీయుతులు రాజేశ్వరరావు, హనుమంతరావు రక్షణ నిధికి విడి విడిగా ఇరవై లంగారం విరాళమిచ్చారు. అదే గ్రామానికి చెందిన శ్రీ నరసింహారావు యీ గ్రామాలలో రక్షణ నిధికి విరాళాలు సేకరించుటకై క్రమశిక్షణతో కృషి చేయడమేగాక స్వతంత్రంగా పదిరూపాయలను నిధికి విరాళంగా యిచ్చారు. నర్సాపూర్ సమితి బ్లాక్‌లో కనీసం రూ 25 వేలు నిధి సేకరించుటకై కృషి జరుగుచున్నది.

గంగావుత్ర సంఘ సభ్యుల విరాళం

హైదరాబాదులోని ప్రకాశంనగర్ భోయిగూడా అగాపురా ప్రాంతాలకు చెందిన గంగావుత్ర సంఘ సభ్యులు రక్షణ నిధికి విరాళాలిచ్చి తోడ్పడ నిశ్చయించారు. ఈ నిర్ణయం దృష్ట్యా గంగావుత్ర సంఘ సభ్యులు యీ నెల 28 న రూ. 200-11 న. పై. లు నగదు ఒక బంగారు ఉంగరం రక్షణ నిధికి విరాళాలుగా సేకరించారు. శ్రీ శంకరావు అధ్యక్షతన రక్షణనిధి సేకరణ సంఘమొకటి యేర్పాటు చేయబడినది. ఈ సంఘంలో శ్రీయుతులు కె. లక్ష్మణరావు, ఎ. ఈశ్వరయ్య, (సంఘ అధ్యక్షులు) లచ్చయ్య మొదలైనవారు సభ్యులుగా నియమితులయ్యారు.

వైరా సమితి

ఖమ్మం జిల్లా "వైరా" పంచాయతి సమితి ఆధ్వర్యమున రక్షణ నిధికై రు. 5 వేలు సేకరించాలని తలపెట్టినది. సమితి అధ్యక్షుడు నరసయ్య రు. 10 వేలకు తక్కువ కాకుండ నిధిని సేకరించాలని నిర్ణయించుకున్నారు. ఒక కంట్రాక్టరు శ్రీ కత్తయ్య రు. 1116 విరాళం ప్రకటించారు. నగరు మాత్రమేగాక సమితి ప్రాంతంలో ఒక బంగారుగాజు, ఒక ఉంగరాలు నిధికి సమర్పించారు.

మెదక్ జిల్లా పౌర రక్షణ కమిటీ

మెదక్ జిల్లా పౌర రక్షణ కమిటీ పరిషత్తు అధ్యక్షులు శ్రీ బాగారెడ్డి అధ్యక్షతన యీ మధ్య సంగారెడ్డిలో సమావేశమై రక్షణ చర్యలను చురుగ్గా కొనసాగించు ఉద్దేశంతో పాలుగు ఉపసంఘాలనేర్పాటుచేసింది

సిద్దిపేట సమితి

సిద్దిపేట బ్లాకు సభ్యులు సమితి అధ్యక్షులు శ్రీ కె. యల్లారెడ్డి అధ్యక్షతన సమావేశమై రక్షణ చర్యలకై మూడు సంఘాలనేర్పాటు చేశారు. బ్లాకు ప్రాంతంలోని రు. 50 వేలు రక్షణ నిధికి సేకరించాలని నిర్ణయమైంది. ఆదివారానికి సమితి సిబ్బంది అధ్యక్షుడు ఉపాధ్యాయులు పుండి రు. 101 సేకరించగలిగారు. సమితి సభ్యులు [illegible] ఫీసును, ఉపాధ్యక్షుడు శ్రీ [illegible] రెడ్డి రు. 100 ను, సమితి [illegible] విరాళంగా ఇచ్చారు.

చైనా పన్నాగాలు

తమ విధానాలు పద్ధతులు మారుస్తూపోవడములో చైనా పరిపాలకులు సిద్ధహస్తులు. మొట్టమొదట తియ్యని కబుర్లు — ఆ తర్వాత కొంగవాటుగా దగ్గుమీద్దర్య చిత్రకణలేని దురాక్రమణ జరపడం. మధ్యలో దొంగమాటలు-మళ్ళీ ఇంకోపోటు- ఇదే పెకింగు అనుసరిస్తున్నపద్ధతి — వాటి పరిపాలకులను స్మరణకుతెస్తూ మధ్య మధ్య గొర్రెతోలు కప్పుకొన్నంత సూత్రీకరణతో ప్రపంచంలో ఇప్పుడెవ్వరూ మోసపోరు. ఈ దొంగ ఎత్తులు - ఈ పన్నాగాలు బాజీలు చేయగా, పన్నాగాన్ని పసిగట్టి చూచింది హిట్లర్ అనుయాయులుగా చైనావారు ఈ ముసుగు వేసుకొని ఈవద్ధతిఅవలంబిస్తున్నారు.

టిబెటుకు "విముక్తి కల్పించిన పెద్దలు" ఈపద్ధతిముందు1950లో టిబెటులో అనుసరించినూచారు. "శాంతియుతంగాటిబెట్టు విముక్తం"చేస్తూ ఈ "విముక్తి"కి ముందు స్నేహపూర్వక శాంతియుతమైన సంప్రదింపులు జరుపుతామన్నారు. వాస్తవానికి 14 సభ్యులతోకూడిన టిబెటు ప్రతినిధులవర్గము ఒకటి పెకింగుకు కలకత్తానుంచి బయలుదేరలేకపోయినది. సరిగ్గా ఆ సమయములో- ఏమాత్రం సిద్ధంగాలేని సమయములో పెకింగు టిబెటుపై ఒక్కదెబ్బకొట్టింది. ఒక దెబ్బన టిబెటును కబళించింది. దురదృష్టవంతులైన టిబెటు ప్రజల్ని హింసించారు. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ లోకసభలో ప్రస్తావిస్తూ ఒక్కమాటప్రశ్న వేశారు. "చైనావారు టిబెటును విముక్తం చేస్తున్నాం అంటున్నారు-ఎవర్నుంచి అని ప్రశ్న. టిబెటు ప్రజలముంచేనా?" చైనా ఇందుకు సమాధానము చెప్పలేదు.

దాదిపూర్తియినతర్వాత సంప్రదింపులు పూర్వకాలంనేచైనాటిబెటు విషయములోకూడా ఇదేపద్ధతి అవలంబించింది. టిబెట్ "స్వయం పరిపాలనాధికారం" దలైలామా అధికారాన్నిగురించి 14 అంశాలతోకూడిన ఒక ఒప్పందము ఒకటి రూపొందించింది. ఇదంతా ప్రపంచం కన్నుకప్పడానికి ఎరచూపించారు.అంధ్రాలుప్రచారము చెయ్యడము మొదలుపెట్టారు. ఇందులో గోబెల్సుమనుంచారు చైనావారు టిబెటుకు చెందిన సంఘ వ్యతిరేకులు భూస్వాములు తమ ప్రజలమధ్యనిలబడగాఉంచినందుకుటిబెటుప్రజలు "సంక్షేమానికి" వ్యతిరేకంగా పనిచేస్తున్నందుకు వారిని శిక్షించవలసి వచ్చింది అన్నారు. టిబెటు ప్రజలుతిరగబడ్డారు. ఆయుధాలు ధరించారు. దయాదాక్షిణ్యాలులేని పెకింగు సామ్రాజ్యవాదులు పైనికులతో ధైర్యసాహసాలుగల ఖంపాహోయులు వీరోచితంగా పోరాడారు. దలైలామా పాండిత్యితో దేశంవదిలి పారిపోయి రావలసివచ్చింది. తమఇండ్లూ, వాకిళ్ళు, విడిచిపెట్టి ఆయనతోపాటు 80 వేలమంది టిబెటు దేశస్థులు పారిపోయి రావలసి వచ్చింది. టిబెట్ దేశ స్వాతంత్ర్యాన్ని తమ పక్కుపాదాల క్రిందపడేసి తొక్కివేసిన తర్వాత చైనావారు టిబెటులో "జాతీయ కార్యక్రమము" ప్రకటించారు.

అదంతా మరో గాథ, అదొక విషాదగాథ.

1954 నుంచీ భారత-చైనాదేశాల సంబంధాల విషయం పరిశీలిస్తే పెకింగ్ విధానం కొంతవ్యర్థం అవుతుంది. మన భూభాగంలో దాదాపు పరిశ్రమలో "సంమతన"జరిగిన ప్రతిపాదిత శాంతియుత సంప్రదింపులకు సిద్ధమవుతూ వచ్చినట్లు నటించింది చైనా. 1945 లో "కారావాలోటి" ఆక్రమణ పూర్తి అయ్యాక ఇదిఇంతకూ మెక్ మోహన్ రేఖకు ఇటువైపు ఉందో! అటువైపు వుందో విచారించడానికి ఒకసంయుక్త తనిఖీ బృందము ఏర్పాటు చేద్దామన్నారు. దానిమీద వాదోపవాదాలు పెంచారు ఆటుతర్వాత కొద్ది కాలానికే చంగ్ చెన్మోలోయలో చైనావారు దాడిజరిపి మన గస్తీదళాలను చెదిరి ఎనిమిది మందిని కాల్చివేశారు. అప్పుడు "దేశ" సరిహద్దు సమస్యను పరిష్కరించుకోడానికి ఒక ప్రణాళికతో సిద్ధమయ్యారు.

రెండు చెవిపోగులను విరాళంగా యిచ్చారు.

నర్సాపూర్ సమితి

నర్సాపూర్ పంచాయతీ సమితి సిబ్బంది రు 529 రక్షణనిధికి విరాళగా చెల్లించారు. సమితి అధ్యక్షులు, అధికారులు పాలుగొని సమితిలో నిధి సేకరణకు పూనుకున్నారు.

ఆర్. టి. సి. ఉద్యోగులు

సికింద్రాబాద్‌లోని రోడ్డుట్రాన్స్‌పోర్టు జనరల్ రేవన్ డిపో ఉద్యోగులు ఒక రోజు వేతనాన్ని విరాళముగా యిచ్చారు. ఆర్. టి. సి. పక్కు పాస్ ఉద్యోగులు రెండు రోజుల వేతనము విరాళము ఇచ్చారు. అలాగే మొత్తాన్ని [illegible] విరాళముయిచ్చారు. ఆర్. టి. సి. ఉద్యోగులందరు యింతవరకు 48 వేల విరాళము యిచ్చారు.

(మొదటి పేజీ తరువాయి)
పదార్థ పరిపూర్ణతకు శ్రీ టి. సాయన్న మంత్రికి స్వాగతం యిచ్చారు.

సమావేశములో రక్షణ నిధికి యీ దినమున విరాళాలు గూడా వసూలయినాయి. కుమారి విద్యాబాయి కాపాడేవి. ప్రభాకర్ భార్గవుడు ఉంగరము, ఫౌంటెన్ పెన్నులు, చౌటుపల్లి వర్తకుల సంఘం 85[illegible], శ్రీ గోవిందరెడ్డి (చౌటుపల్లి) గ్రామము తరపున 30[illegible], ఈ గ్రామ కాపులు 114 గ్రాముల బంగారము, 11 గ్రాములు చిన్న హన్మంతరెడ్డి, 11 గ్రాములు బంగారెడ్డి, ఇంకా 219 గ్రాముల మవర్ణము రక్షణ నిధికి సమర్పించారు. వల్లకొండ 1752, రెండర్ల 1016, బషీరాబాద్ 1116, మర్పల్లి 1516, చౌటుపల్లి, బషీరాబాద్‌ల నుంచి సర్పంచులు రేడియో సెట్లు కూడా ఇచ్చారు.

ఆర్మూరు

ఆర్మూరు పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశములో మంత్రి డా॥ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ పంచాయతీ సభ్యుల విశేషబాధ్యతను దిగ్విజయం చేయుటకు గట్టికృషి చేయవలయునని గ్రామాభివృద్ధికి తగుశ్రద్ధ పూనుకొనవలయునని కోరారు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ గంగాధర్ స్వాగతపత్రము సమర్పించారు.

చైనా దుష్కృత్యాన్ని ఖండిస్తూ నగర కార్మికుల తీర్మానం

ప్రతాపగిర్జికోతి సభలో

హైదరాబాద్, నవం 28
ప్రతాపగిర్జికోతిలో గతరాత్రినగర ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన జరిగిన సభకు రాష్ట్ర శాసనసభ్యులు శ్రీ మక్దుం మొహియుద్దీన్ అధ్యక్షత వహిస్తూ చైనా దురాక్రమణ చర్యలను ఖండిస్తూ ఆయన ప్రసంగిస్తూ అంతర్జాతీయ కమ్యూనిజంలో సమ్మకము లేనందుగల్ల నే శాంతిముసుగు దేశముగా పేరొందిన భారతదేశముపై దాడిచేసిందన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. చైనావారు వ్యతిరేకముగా జరిగే పోరాటము కమ్యూనిజానికి వ్యతిరేకముగా జరిగే పోరాటముగా గుర్తించరాదని పేర్కొంటూ భారతదేశముపై పెకింగ్ రేడియో చేస్తున్న దుష్ప్రచారాన్ని నిశితముగా విమర్శించారు. డా॥ జాన్ బ్రదర్ గూడ్ మాట్లాడుతూ చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనకు మోసపోరాదని హెచ్చరిస్తూ కార్మికులకి అంశము వివరించుటకై మరోసభ యేర్పాటు చేయాలన్నారు. శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి ఉపన్యసిస్తూ ధరలు పెంచేవారిపై తగిన చర్యలు ఏమో వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చైనా దురాక్రమణను ఖండిస్తూ సభలో ఒక తీర్మానము చేయబడినది. ప్రధాని శక్తిసామర్థ్యాలపట్ల మనమానము కలిగించడానికి అభివృద్ధి నిరోధకులు చేస్తున్న కృషిని ఖండిస్తూ మరో తీర్మానము చేయబడింది. 5 వేలమంది కార్మికులు సభకు హాజరైనారు. సభకు ముందు చార్మినార్ వద్దనుంచి ప్రదర్శనగా తిరిగి సభకు కార్మికుల ఉత్సాహం పెద్దయెత్తున నిర్వహించబడినది.

కోలారు బంగారు గనులు

కేంద్రంచే శనివారం నాడు స్వాధీనం

న్యూఢిల్లీ, నవం 28
భారత ప్రభుత్వం డిసెంబరు 1న మైసూరు ప్రభుత్వం నుంచి కోలారు గనులను అప్పగింత పెట్టుకోవడానికి నిశ్చయించింది. ఈ గనులలో మైసూరు ధాంపియన్, నందీద్రుగ్ గనులున్నాయి ఆర్థిక మంత్రిత్వశాఖ ఈ గనులను దీపార్టుమెంటు సంస్థగా స్వయంగా నిర్వహిస్తుంది. ఆర్థిక, గనులు ఇంధనం, కార్మిక ఉద్యోగ కల్పన మంత్రిత్వశాఖలూ మైసూరు ప్రభుత్వం ఆ గనుల కన్సల్టింగు ఇంజనీర్ల ప్రతినిధులతో కూడిన ఒక బోర్డుకు వీటి యాజమాన్యం అప్పగింత పెట్టబడుతుంది.

ఈ బదిలీకి సంబంధించిన పనులపై కేంద్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వం మధ్య స్థూలంగా ఒప్పందం జరిగింది.

ఈపాటి కూడా సరిగ్గా ఇదే పద్ధతి అవలంబించారు. అక్టోబరు 20వ తేదీన పరిహద్దు పొడుగునా జరిపోయిన చైనీయులతో పెద్దఎత్తున దాడి జరిపి నాలుగురోజుల తర్వాత చైనా ప్రధాని మోసముతో కూడిన శాంతి ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనల తరువాత మళ్ళీ మరోసారి పెద్ద పెట్టున దురాక్రమణ జరిపారు. మళ్ళీ ఇప్పుడు చైనావారు శాంతి ప్రతిపాదనంటూ ఎలా కూస్తున్నారో చూడండి.

—సంజయ

ఆసియాలో పెకింగు 'హద్దులేని లక్ష్యాలు

చైనా 'దుష్టవల' పై ప్రపంచ పత్రికల అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబర్ 28
చైనా ఇటీవల చేసిన యుద్ధవిరమణ తదితర ప్రతిపాదనల సందర్భముగా, ప్రపంచ పత్రికలు చైనాపాలకుల హద్దులేని లక్ష్యాలను ప్రస్తావించి వ్యాఖ్యానించాయి.

చైనా యుద్ధ విరమణ ప్రకటన పూర్తిగా హేతు విరుద్ధముగా శేషపోయినా, అందులో అనేక దుష్టనలు యున్నాయని న్యూయార్కు టైమ్స్ పత్రిక సంపాదకీయములో వ్రాసింది.

భారతదేశము యుద్ధ విరమణ షరతులను ఉల్లంఘించినదని నేరము మోపేందుకు ఆ ప్రతిపాదనలలో చైనాకు అవకాశము ఉందని ఆపత్రిక అభిప్రాయపడింది. చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనలపై నిర్ణయము చేసే ముందు నెహ్రూ ఆయన సహచరులూ ఆ ప్రతిపాదనలలోని అన్ని అంశాలనూ జాగ్రత్తగా పరిశీలి చేయాలని ఆ పత్రిక వ్రాసింది.

చైనా విస్తరణ వాదం

"టైమ్స్" అనే పత్రిక క్రింద యీ పత్రిక లోని సంపాదకీయంలో యుద్ధ విరమణ కారణాలపై వ్యాఖ్యానిస్తూ చైనా అగ్నేయాసియా సామ్రాజ్య వాదాన్ని కృషిని కొనసాగిస్తూనే ఉంటుందనీ అయితే ఆ కృషి దళవారీగా సాగుతుందనీ, ఇప్పుడు రెండవదశ (మొదటిదశ టిబెట్) పూర్తి అయిందనీ వ్రాసింది. చైనా ఉపసంహరణకు ఆ సలు కారణాలేమిటో "కనిపెట్టాలని" ఆ పత్రిక పేచురించినది.

"న్యూ యార్కు హెరాల్డు ట్రిబ్యూన్" పత్రిక వ్యాఖ్యానిస్తూ చైనా సవాలు పెదుర్కొనేందుకు భారతదేశము దాని తో సమమైన సైనిక బలాన్ని సమకూర్చుకోవాలనీ, ఇందుకు ఆర్థికాభివృద్ధిని త్యాగము చేయవలసి ఉంటుందనీ వ్రాసింది. ప్రస్తుత పాలకుల క్రింద ఇండియా సరిగా పనిచేయలేదని నిరూపించడమే పెకింగు ఉద్దేశమనీ, నెహ్రూ ఇప్పుడు ఆయుధాలకోసము పాశ్చాత్య దేశాల సహాయము కోరుతున్నారనీ అలాగే భారత ప్రజాస్వామ్యం నిలుకుకూడా ఆయన పాశ్చాత్య దేశాల సహాయము కోరాలనీ ఆ పత్రిక వ్రాసింది.

వాషింగ్టన్ పోస్టు పత్రిక చైనా యుద్ధ విరమణ చర్యపై వ్యాఖ్యానిస్తూ అందుకు కారణాలేమైనప్పటికీ, యుద్ధము తప్పినప్పటికీ శాంతివాదనీ చైనా కమ్యూనిస్టుల లక్ష్యాలకు హద్దు లేదని వ్రాసింది. ఈ యుద్ధ విరమణ అవకాశాన్ని పునస్కరించుకుని భారత దేశము తన సాయుధ దళాలను పునర్వ్యవస్థీకరించుకోవాలనీ, యీ ఉపఖండము ఉమ్మడి రక్షణకు ఇతర అగ్నేయాసియా దేశాల సహకారాన్ని కోరాలనీ, పాకిస్తానుతో శాంతి సామరస్యాలను పునరుద్ధరించుకోవాలనీ వ్రాసింది.

"డెయిలీ ఎక్స్ ప్రెస్" (స్వీడన్) పత్రిక "పెనుభూతం విశ్రాంతి" అనే శీర్షిక క్రింద సంపాదకీయములో పూర్తిగా గందరగోళములో పడ్డారని తెల్ఫార్డ్ రవెల్ ను విమర్శించినది.

చైనా దురాక్రమణ రష్యా కాయకులకు కూడా తలనొప్పి కలిగించినదనీ తనకు అనుకూల ప్రచారము సాగించుకుకోడంకు వీలుగా కొంతకాలము ఆగడమే చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనల అంతర్యమని ఆ పత్రిక వ్రాసింది.

మలయా పత్రికల సందేహాలు

యుద్ధ విరమణ ప్రతిపాదనలను చైనా హృదయ పూర్వకముగా చేసినదా అని మలయాలోని రెండు ప్రముఖ పత్రికలు సందేహాలు వెలిబుచ్చాయి.

చైనా యుద్ధ విరమణ ప్రతిపాదనలు శాంతికాంక్షియనని "స్ట్రెయిట్సు టైమ్స్" పత్రిక దవ విస్పష్ట అభిప్రాయాన్ని ప్రకటించినది. అదువు రేఖ కనిపిస్తోందాంమ వెంకొల్పడములో భారతదేశ సహకారాన్ని పెకింగ్ కోరడము చైనా బుద్ధిపూర్వకముగా స్వయముగా నిర్దేశించిన పరిహద్దులను అంగీకరించడ మనడమేనని ఉపసంహరణ అనంతరం చైనాసరిహద్దులలో సెప్టెంబర్ 8వ తేదీన ఉన్నశోటుకంటె చాల వెనుకకు వెళ్ళడము జరుగుతుందనడము మొదటి దానికి విరుద్ధమనీ సెప్టెంబర్ 8వ తేదీకి పూర్వపు స్థితిని అంగీకరించాలని ఆక్టోబరులో శ్రీ నెహ్రూ చేసిన ప్రతిపాదనను చైనా తిరస్కరించినదనీ ఆ పత్రిక పేర్కొన్నది. ఆ ప్రతిపాదనలను పెకింగు ఇప్పుడు అంగీకరించ దలుచుకుంటే ఆ ప్రకటనలో ఆ విషయము ఉండనవసరము లేదాని అనికూడ ఆ పత్రిక వ్రాసింది.

ఆ ప్రకటనలో చైనా ధోరణి "హృదయ పూర్వకమైన సంప్రదింపుల" పట్ల శ్రీ నెహ్రూకు ,నియత్నాన్ని కలిగించాలన్న విధంగా వున్నదనీ, భారత దేశం సామ్యాన్ని వాదులలో దేశాలు కలుపుతున్నదని పెకింగ్ చేసిన ఆరోపణ సమాధానం తెప్పవలసినంత లేనంత వింతగా వున్నదని కూడ ఆ పత్రిక పేర్కొన్నది.

పెకింగ్ చేసిన ప్రతిపాదనలు మిత్రులను, విరోధులను తటస్థులను గందరగోళపరిచేవిగా వున్నాయని మాంచెస్టర్ గార్డియన్ పత్రిక అభివర్